సాక్షి 24|7
సంగారెడ్డి
ఆదివారం 7-1-2018

ఊరు మురిసేలా..

విదేశాల్లో స్థిరపడినా కన్న ఊరును మరిచిపోలేదు. సంపాదించిన దాంట్లోంచి కొంత సేవకు కేటాయిస్తున్నారు. గ్రామాభివృద్ధి, బడి, గుడి, విద్య, వైద్యం తదితర రూపాల్లో సేవలందిస్తూ మమకారం చాటుకుంటున్నారు. జవనరి 9న ఎన్నారై దినోత్సవం సందర్భంగా ప్రవాస తెలంగాణ వాసుల సేవా కార్యక్రమాలపై వీకెండ్ ప్రత్యేకం..

- 7,8-9 పేజీల్లో

Weekend

హామీలు నిలబెట్టుకుంటాం

- అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- పేదల సొంతింటి కల నిజం చేస్తాం
- మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీరు
- మిషన్ కాకతీయతో చెరువులకు జలకళ
- ప్రజలకు సేవ చేయడం అదృష్టం
- నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

11 లో



కొత్త కిక్కు

నూతన సంవత్సర ప్రభావం


- డిసెంబర్ 31 ఒక్కరోజే రూ.17 కోట్లు తాగేశారు
- మద్యం విక్రయాల్లో ఆల్‌టైం రికార్డు
- గుడుంబా నియంత్రణతో పెరిగిన అమ్మకాలు
- ఎక్సైజ్‌శాఖకు, వ్యాపారులకు కాసుల పంట
- గత ఏడాదితో పోలిస్తే భారీగా ఆదాయం

సంగారెడ్డి క్రైం: కొత్త సంవత్సరం మద్యం ఏరులై పారింది. మద్యంప్రియులు తెగ తాగేశారు. డిసెంబర్ 31 ఆదివారం రావడం కలిసొచ్చింది. ఉదయం నుంచే మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి. మరోవైపు గుడుంబా నియంత్రణతో మద్యం అమ్మకాలు పెరిగాయి. ధరలు పెరిగినా ఏ మాత్రం ప్రభావం చూపలేదు. జిల్లాలో ఆల్‌టైం రికార్డు నెలకొంది. డిసెంబర్ 31 ఒక్క రోజునే రూ.17కోట్ల మద్యం జిల్లావ్యాప్తంగా అమ్ముడు కావడం విశేషం. అటు ఎక్సైజ్ శాఖకు, ఇటు మద్యం వ్యాపారులకు లాభాల పంట పండింది. ఆదాయం గణనీయంగా పెరిగింది. గత డిసెంబర్ మొత్తం కలిపి రూ.62.42 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. 2016 డిసెంబర్‌లో రూ.45.45 కోట్ల అమ్మకాలు జరిగాయి. గత ఏడాదితో పోల్చితే 37.32 శాతం అదనపు ఆదాయం సమకూరింది. సోషల్ మీడియాలో ఇంగ్లిష్ సంవత్సరం భారతీయ సంప్రదాయానికి విరుద్ధమని విస్తృత ప్రచారం జరిగిన నేపథ్యంలో ఈవెంట్లు కాస్త

- మిగతా 2లో

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జహీరాబాద్: మండలంలోని కాశీంపూర్ శివారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలివీ.. కర్ణాటక రాష్ట్రం హుమ్నాబాద్ తాలూకా, దుబల్‌గుండి గ్రామానికి చెందిన రమేష్(40) సోదరుడు సంజుతో కలిసి జహీరాబాద్ నుంచి కాశీంపూర్ గ్రామానికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో రమేష్ అక్కడికక్కడే మరణించాడు. సంజు తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రిలో వైద్యం అందించి, పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడు రెండు నెలలుగా జహీరాబాద్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. చింత చెట్లకు చింత పండును రాల్చే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చింతపండు చెట్ల నుంచి రాల్చే పని కోసం కాశీంపూర్‌లో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. సొంత పనిపై జహీరాబాద్ వచ్చి కాశీంపూర్‌కు తిరుగు పయనంలో ప్రమాదానికి గురయ్యారు. ఏదైనా వాహనం ఢీకొని ఉంటుందని భావిస్తున్నారు. ప్రమాద కారణాలను పోలీసులు విచారిస్తున్నారు.



ప్రకృతికి దిద్దిన పాపిటలా..

మిరుదొడ్డి(దుబ్బాక): దూరపు కొండలు నలుపు. అటు ఇటు నింగికి అద్దం పట్టినట్లు పచ్చని పంట పొలాలు. మధ్యలో పాపిట తీసిన వైనంలా చెరువు కట్ట సోయగం. చూసిన ప్రతి ఒక్కరికి ఈ దృశ్యం మహదానందం కలిగిస్తోంది. మిరుదొడ్డి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, జంగపల్లి గ్రామాల శివారులో సహజసిద్ధంగా వెలసిన మల్లన్న బండపై నుండి ఈ దృశ్యం కనిపించగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది.

సమాచారం

10 నుంచి కరాటే టోర్నీ



కొండాపూర్ (సంగారెడ్డి): 63వ నేషనల్ కరాటే టోర్నమెంటను ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు కొల్లూరులోని సమష్టి ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులందరికీ ఈ నెల 10న జిల్లా విద్యాధికారి ఆన్‌డ్యూటీ సదుపాయాన్ని కల్పించినట్లు చెప్పారు. జిల్లాలోని క్రీడా సంఘాలు, క్రీడాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఐసీడీఎస్‌ను కేంద్రం నిర్వీర్యం చేస్తోంది

సంగారెడ్డిటౌన్: గర్భిణులు, బాలింతలు, పిల్లలు, పేద ప్రజలకు సేవలందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసీడీఎస్ స్కీంలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పాటు మరింత నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతున్నదని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవ అధ్యక్షుడు కె.రాజయ్య ఆరోపించారు. జనవరి17న కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే స్కీం వర్కర్ల దేశ వ్యాప్త సమ్మెలో (ఐడి యాక్ట్ 22/1 ప్రకారం)సంగారెడ్డి జిల్లాలోని అంగన్‌వాడీ ఉద్యోగులంతా పాల్గొంటారని ఈ మేరకు శనివారం జిల్లా ఐసీడీఎస్ పీడీకి తెలియజేసేందుకు సమ్మె నోటీసును కార్యాలయం సూపరింటెండెంట్ నుస్రత్ అలీకి అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోగా, రాష్ట్రంలో వేగవంతంగా అమలు చేయాలనీ చూస్తోందని ఆరోపించారు. జనవరి 17న స్కీమ్ వర్కర్ల దేశ వ్యాప్త సమ్మె చేయాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయన్నారు. ఈ నిర్ణయాన్ని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) అంగీకరిస్తోందని రాజయ్య చెప్పారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న రాజయ్య తదితరులు

ఉద్యాన పంటలపై ఆసక్తి చూపాలి

రైతులకు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు సూచన

జహీరాబాద్: రైతులు పండ్లు, కూరగాయల పంటల సాగుపై ఆసక్తి చూపాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు అన్నారు. మండలంలోని హోతి(బి) గ్రామంలో శనివారం రైతులకు పండ్ల తోటల పెంపకం, కూరగాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూరగాయల సాగుపై రైతులకు సరైన అవగాహన లేకే నష్టపోతున్నారన్నారు. సకాలంలో యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. పాలిహౌస్‌లకు అధికంగా వ్యయం చేయాల్సి వస్తున్నందున వాటి స్థానంలో రాతి స్తంభాలు ఏర్పాటు చేయడం, వాటిపై షెడ్ నెట్‌ను వేసుకోవడంతో ఖర్చు తగ్గనుందన్నారు. ఈ విధానం ద్వారా పందిరి కూరగాయలతో పాటు ఇతర కూరగాయలను సాగు చేసుకునేందుకు అనువుగా ఉంటుందన్నారు. వీటిని రైతులకు సబ్సిడీ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. గత ఏడాదికి సంబంధించి ప్రభుత్వం ఆలు గడ్డ విత్తనం సబ్సిడీ ఇస్తున్నట్లు ప్రకటించిందని, ఇప్పటి వరకు తమకు అందలేదని పలువురు రైతులు ప్రశ్నించారు. ఇందుకు సో మేశ్వరరావు సమాధానం ఇస్తూ ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం ఉద్యానవన అధికారి కీర్తి మాట్లాడుతూ.. రైతులు నాణ్యవంతమైన ఆలు గడ్డ విత్తనాన్ని వాడక పోవ డం వల్లే తెగుళ్ల సోకుతున్నాయన్నారు. ఫౌండేషన్ విత్తనాన్ని నాటుకుంటే తెగుళ్ల రాకుండా ఉంటాయని, మంచి దిగుబడులు వస్తాయన్నారు. మామిడి తోటల్లో చేపట్టాల్సిన యాజ మాన్య పద్ధతుల గురించి సోమేశ్వరరావు, డీడీఎస్-కేవీకే శాస్త్రవేత గాయత్రి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిరంజీవి ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు కిషన్ రావు పవార్, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మాణిక్య మ్మ, ఎంపీడీఓ రాములు, ఏడీఏ వినోద్‌కుమార్, కేవీకే శాస్త్రవేత కె.భార్గవి, ఉ ద్యానవన శాఖ అధికారులు కీర్తి, విఠల్, రైతులు పాల్గొన్నారు.



రైతులు సాగు చేస్తున్న ఆలు పంటను పరిశీలిస్తున్న ఉద్యానవన అధికారి సోమేశ్వరరావు

'కొత్త' కిక్కు

▶మొదటిపేజీ తరువాయి

తగ్గుముఖం పట్టినా మద్యంప్రియులు మాత్రం ఎంచక్కా రూ.17 కోట్ల మద్యాన్ని ఒకేరోజు లాగించేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని, 31 రాత్రి 10 నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని పోలీస్‌శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో బయటికి రాకుండా ఇళ్లలోనే గుట్టుచప్పుడు కాకుండా తాగేశారు.

ధరలు పెరిగినా లెక్కలేదు...

నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మద్యంప్రియుల నుంచి మరింత ఆదాయాన్ని రాబట్టేందుకు మద్యం ధరలు భారీగా పెంచింది. అయినప్పటికీ ధరల ప్రభావం ఏ మాత్రం పని చేయలేదు. మద్యంప్రియులు మరింత జోష్‌తో అధికంగా తాగేశారు. వయసు తారతమ్యం లేకుండా కొత్త ఏడాదిని వారికి నచ్చిన కం పెనీల మద్యాన్ని తాగుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకొన్నారు.

(జూలై నుంచి డిసెంబర్ వరకు విక్రయాలు రూ.కోట్లలో)

2016లో	2017లో
రూ.45.06	రూ.49.72
రూ.38.78	రూ.43.93
రూ.36.15	రూ.39.17
రూ.49.55	రూ.61.90
రూ.42.43	రూ.52.82.68
రూ.45.45	రూ.62.42.58

గుడుంబా నియంత్రణతో పెరిగిన అమ్మకాలు..

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో గుడుంబాను నియంత్రించడంతో మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి. మారుమూల ప్రాంతాలైన నారాయణఖేడ్, జహీరాబాద్ తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో సైతం గత ఏడాదితో పోల్చితే 43.14 శాతం, 42.98శాతం, సంగారెడ్డిలో 43.08 శాతం విక్రయాలు జరిగాయి.

రికార్డు స్థాయిలో విక్రయాలు..



గత సంవత్సరం కన్నా ఈ ఏడాది మద్యం విక్రయాలు రికార్డు స్థాయిలోనే జరిగాయి. డిసెంబర్ 31 ఒక్క రోజే రూ.17కోట్ల మద్యం జిల్లావ్యాప్తంగా అమ్ముడు కావడం చెప్పుకోదగ్గ విషయం. గ్రామాల్లో గుడుంబా, కల్తీ సారా తయారీని పూర్తిగా నియంత్రించడంతో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి.

–ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రయ్య

పనికి తగిన వేతనం ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య

సంగారెడ్డి క్రైం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్కీంలలో పని చేస్తున్న వర్కర్లందరికీ పని తగ్గ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య అన్నారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో శని వారం జేసీ వాసం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాల్లో ఎన్నో సంవత్సరాల నుంచి స్కీం వర్కర్లు పని చేస్తున్నా నేటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. స్కీం వర్కర్ల సమస్యలపై ఈనెల 17న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డీఈఓ కార్యాలయంలో సీఐటీయూ నాయకులు స్వాతి, యశోద, రజిత, విజయ, దేవి, డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు.



జేసీకి వినతిపత్రం సమర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

జైలు నిబంధనలకు లోబడే..

సంగారెడ్డిక్రైం: జైలు నిబంధనలకు లోబడే హైదరాబాద్ ప్రాంతీయ జైళ్ల ఉప శాఖ అధికారి ఎంపిక చేసిన ఖైదీలను జైలు మ్యూజియంలోకి తీసుకెళ్లి తిరిగి జిల్లా జైలుకు తీసుకువచ్చినట్లు జైలు పర్యవేక్షణ అధికారి సంతోష్‌కుమార్‌రాయ్ తెలిపారు. 'ఇదేనా రక్షణ' శీర్షికన శనివారం 'సాక్షి'లో ప్రచురితమైన వార్తకు స్పందించిన ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను ఆరుబయట కారాగారంలో పని చేసేందుకు ఎంపిక చేశారని, వారినే తీసుకెళ్లినట్లు చెప్పారు.

పెళ్లి చేసుకోవాలని యువతికి బెదిరింపులు

ముగ్గురిపై కేసు నమోదు

కల్హేర్(నారాయణఖేడ్): పెళ్లి చేసుకోవాలని ఓ యువతిని బెదిరింపులకు గురిచేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సిర్గాపూర్ ఎస్ఐ మహేష్ శనివారం తెలిపారు. సిర్గాపూర్ మండలం వంగ్దాల్ రూప్లానాయక్ తండా యువతి రాథోడ్ ఆమని అదే తండాకు చెందిన మారుతి కొంత కాలం ప్రేమించుకున్నారు. ఇటీవలే ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. పెళ్లి చేసుకునేందుకు యువతి నిరాకరించింది. దీంతో పెళ్లి చేసుకోవాలని మారుతి వెంటపడడం ప్రారంభించాడు. అమె అంగీకరించకపోవడంతో మారుతి అన్న కొడుకులు మానిక్, భక్షిరాం, భీంరావు కలిసి ఆ యువతిని, ఆమె తండ్రి వసంత్‌ను చంపేస్తామని బెదిరింపులకు గురిచేశారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితులు ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ మహేష్ చెప్పారు.



ఉదయభానుడి కోసం..

మిరుదొడ్డి(దుబ్బాక): ఉదయం పొగ మంచు కురిసే వేళ... వెన్నులో చలి పుడుతుంటే జనాలు రగ్గులు, చలి మంటలు వేసుకొని ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకుంటారు. మరి చిరు ప్రాణులు, పక్షుల సంగతేమిటి? గజగజ వణికించే చలిలో ఉదయ భానుడి వెచ్చని కిరణాల కోసం చిరు పక్షులు గుంపుగా కరెంటు తీగపై వాలిపోయాయి. వెచ్చదనం కోసం చిరుప్రాణుల నిరీక్షణ ప్రకృతికే వన్నె తెచ్చింది. ఈ దృశ్యం మండల కేంద్రమైన మిరుదొడ్డిలో శనివారం కనిపించగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది.

యువకుడి ఆత్మహత్యాయత్నం

జెడ్పీటీసీ భర్త మోసం చేశాడని ఆరోపణ

సిద్దిపేటరూరల్: సిద్దిపేట జెడ్పీటీసీ భర్త తనను మోసం చేశాడని ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని పుల్లూరు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధితుడు, కుటుంబీకుల కథనం మేరకు మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన కర్రె కనకరాజు (45) వద్ద నుంచి రాఘవాపూర్ గ్రామానికి చెందిన జెడ్పీటీసీ గ్యార వజ్రవ్వ భర్త యాదగిరి రెండు సంవత్సరాల క్రితం కారును అద్దెకు తీసుకున్నాడు. అందుకు సంబంధించి ఓ అంగీకార పత్రాన్ని రాసుకున్నారు. దీంతో కొంత కాలానికి జెడ్పీటీసీ భర్త చేతిలో ఆ కారు ప్రమాదానికి గురైంది. అప్పట్లో కుకునూరుపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి యాదగిరి పట్టించుకోవడం లేదు. రెండేళ్లు గడుస్తున్నా కారుకు సంబంధించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ రాలేదు. దీంతో బ్యాంకు చెల్లించాల్సిన బకాయిలు, ఫైనాన్స్ వారు బాధితుడి ఇంటికి తాళం వేశారు. యాదగిరి కారు ప్రమాదం చేయడంతో పాటు తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇంటి చుట్టూ తిప్పించుకుంటున్నాడు. దీంతో కనకరాజు దిక్కుతోచక పురుగుల మందు తాగి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబీకులు వెంటనే కనకరాజును సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కనకరాజు పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు.



ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కనకరాజు

కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి



కుక్కల దాడిలో మృతిచెందిన గొర్రెలు

ములుగు(గజ్వేల్): గొర్రెల మందపై ఊరకుక్కలు దాడి చేసిన సంఘటనలో 30 గొర్రెలు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ములుగు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన పూడూరి మల్లేష్ తనకున్న గొర్రెలను శుక్రవారం రాత్రి కొట్టంలో తోలాడు. తెల్లవారు జామున వెళ్లి చూసే సరికి కుక్కల దాడిలో 30 గొర్రెలు మతి చెంది కనిపించాయి. గొర్రెల మృతితో సుమారు రూ.1.5లక్షల నష్టం వాటిల్లిందని, ఉపాధిని కూడా కోల్పోయానని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు

కొండాపూర్(సంగారెడ్డి): ట్రాక్టర్‌ను వెనుక నుంచి కారు ఢీ కొని డ్రైవర్‌కు స్వల్ప గాయాలైన సంఘటన శనివారం మండలంలోని మల్కాపూర్ 65వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం రాయికోడ్ మంలం పిప్పట్‌పల్లి గ్రామానికి చెందిన సంగమేశ్వర్ శనివారం ఉదయం కారులో సదాశివపేటకు వెళ్తున్న క్రమంలో మల్కాపూర్ 65వ జాతీయ రహదారి గోకుల్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఆగి వున్న ఇటుక ట్రాక్టర్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. దీంతో డ్రైవర్ సంగమేశ్వర్‌కు నోరు కింది భాగంలో స్వల్పంగా గాయాలైనట్లు 108 సిబ్బంది ప్రశాంత్, ఫైలట్ రమేష్ తెలిపారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో గాయపడిన సంగమేశ్వర్ వద్ద రూ. 74,470 లు వుండగా ప్రభుత్వాస్పత్రిలోని వైద్యులకు అందించినట్లు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంగమేశ్వర్

కంది పంట దగ్ధం

మద్దూరు(హుస్నాబాద్): ప్రమాదవశాత్తు రెండెకరాల కంది పంట దగ్ధమైన సంఘటన మండలంలోని గాగిళ్ళాపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడి వివరాల ప్రకారం మండలంలోని గాగిళ్ళాపూర్‌కు చెందిన బండి బాలయ్య గత ఖరీఫ్‌లో రెండు ఎకరాల కంది పంటను వేశాడు. ఉన్నట్టుండి శుక్రవారం మధ్యాహ్నం వ్యవసాయ బావివద్ద చేతికొచ్చిన కందిచేనుకు నిప్పంటుకొని మంటలు లేచాయి. ఇది గమనించిన బాలయ్య మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. గుర్తు తెలియని వ్యక్తులే కంది పంటకు నిప్పంటించారని బాధితుడు అనుమానం వ్యక్తం చేస్తున్నాడు. పంట దగ్ధంతో తనకు 70వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.



దగ్ధమైన కందిచేనులో బాధిత రైతు బాలయ్య

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణ సమీపంలోని అల్లీపూర్ పారిశ్రామికవాడ దాల్‌మిల్‌లో పనిచేస్తున్న కార్మికుడు కరెంట్ షాక్ తగిలి శనివారం మృతి చెందినట్లు జహీరాబాద్ ఎస్ఐ. ప్రభాకర్ రావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు రాష్ట్రం తిర్చి జిల్లా ఈశ్వరపట్టి తాలుకా సేర్వారంపట్టి గ్రామానికి చెందిన అల్లగర్‌స్వామి(40) పది సంవత్సరాల క్రితం ఉపాధి కోసం జహీరాబాద్‌కు వచ్చాడు. అల్లీపూర్ పారిశ్రామికవాడలో గల ఓ దాల్‌మిల్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. తమిళనాడుకు చెందిన మరో కార్మికుడు పలానివెల్‌తో కలిసి వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. సేఫ్టీపరికరాలు వాడకుండా వెల్డింగ్ చేస్తున్న సమయంలో షాక్ తగిలి పడిపోయాడు. అక్కడ పనిచేస్తున్న వారు వెంటనే స్థానిక ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కార్మికుడు పలానివెల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



అల్గర్ స్వామి మృతదేహం

వృద్ధుడి అదృశ్యం..

మనోహరాబాద్(తూప్రాన్): ఫాం హౌస్‌లో పని చేస్తున్న వ్యక్తి అదృశ్యమైన ఘటన గత ఏడాది డిసెంబర్ 25న చోటు చేసుకుంది...ఎస్ఐ వరప్రసాద్ కథనం మేరకు రాజస్థాన్‌కు చెందిన విద్యాధర్‌సింగ్(55) మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామ శివారులో తారాచంద్ ఫాం హౌస్‌లో కొన్నేళ్లుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 25న ఫాంహౌస్ నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వారి ఇళ్ల వద్ద వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో అతని అల్లుడు పవన్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



విద్యాధర్‌సింగ్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మరొకరికి గాయాలు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని బండపల్లి సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బండి రాములు (40) అనే వ్యక్తి పుట్ట రమేష్‌తో కలిసి బైక్‌పై చేర్యాల వైపునకు వస్తుండగా చుంచనకోట నుంచి పునాదిరాళ్ల లోడుతో వస్తున్న ట్రాక్టర్ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో రాములు అక్కడికక్కడే మృతి చెందగా రమేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన రమేష్‌ను చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాస్తారోకో..

చేర్యాల–చుంచనకోట రహదారి విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలంటూ చుంచనకోట, లింగంపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జనగామ–సిద్దిపేట ప్రదాన రహదారిపై స్థానిక చుంచనకోట క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా ఆర్అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఈ రోడ్డులో ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రమాద సంఘటన



రాములు (ఫైల్)

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

సంగారెడ్డి వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
20.0°/14.0°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	సరదాగా కాసేపు
ఉ.09.30	జ్యూక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.12.30	ప్రాపర్టీ ప్లస్
మ.02.30	న్యూస్ ఫీచర్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
సా.06.00	రీజనల్ న్యూస్
సా.06.30	న్యూస్ ఫీచర్
రా.07.30	స్టార్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో ఆదివారం గదుల సమాచారం:

రూ.300 గదులు 27 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 24 ఖాళీగా ఉన్నాయి.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 9491000652.
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి ఎం.పోచయ్య
ఫోన్: 9553783488.





Padi-Panta

చలికాలం.. జీవాలు పదిలం

హుస్నాబాద్‌రూరల్: తెలంగాణ రాష్ట్రంలో గొల్లకుర్మలతో పాటు ఇతర కుటుంబాల వారు కూడా గొర్రెల పెంపకం చేపట్టి ఉపాధి పొందుతున్నారు. తక్కువ పెట్టుబడితో లాభాలను పొందగలగడంతో గొర్రెల పెంపకం ఇప్పుడు లాభదాయకంగా ఉంది. పెంపకందారులకు తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను అందించి ప్రోత్సహించడం వల్ల అనుభవం లేని గొల్లకుర్మలకు కూడా జీవాల పెంపకం చేపట్టాల్సి వస్తోంది. గొర్రెల పెంపకంలో అనుభవ లేమి, జీవాలకు వచ్చే వ్యాధుల గురించి తెలియకపోవడం, సరైన సమయంలో నివారణ చర్యలు చేపట్టకపోవడం వల్ల జీవాలు వ్యాధుల బారినపడి మరణిస్తుడంతో గొర్రెల పెంపకందారులకు ఆర్థికంగా నష్టపోతున్నారు. గొర్రెల పెంపకంలో, వాటికి వచ్చే వ్యాధుల నివారణలో జాగ్రత్తలు తీసుకొంటే గొర్రె పిల్లలు ఎదిగి మంచి లాభాలను ఆర్జించి పెడతాయి. చలి

- నోటిపుండ్లు, అమ్మతల్లి రోగాలు
- గొర్రెల పెంపకందారులు ముందే జాగ్రత్తలు తీసుకోవాలి
- పశువైద్యాధికారి సలహా సూచనలు



డాక్టర్ విజయభాస్కర్,

కాలంలో వచ్చే వ్యాధులపై తగిన జాగ్రత్తలు తీసుకుంటే సంక్రాంతి తర్వాత గొర్రెలకు తగ్గి మందలు హెచ్చే అవకాశం ఉంటుందని హుస్నాబాద్ మండల పశువైద్యాధికారి విజయభాస్కర్ చెబుతున్నారు. ఆయన సూచనలు..

నోటి పుండ్లు: సూక్ష్మజీవుల వలన గొర్రెల్లో అన్ని కాలాల్లో ముఖ్యంగా చలికాలంలో సంక్రమించే అంటువ్యాధి ఇది. ప్రస్తుతం మన దేశంలో అన్ని రాష్ట్రాల గొర్రెలలో ఈ వ్యాధి ఉన్నట్లు పశు వైద్యులు చెబుతున్నారు.

లక్షణాలు: ముక్కుపై, పెదవులపై, కంటిచుట్టూ పొక్కులు, బొబ్బలు వస్తాయి. పుండ్లు వలన గొర్రె నోరు తెరవలేకపోతుంది. గాయాల నుంచి చీము, నెత్తురు కారుతుంది. కన్ను, ముక్కు నుంచి చిక్కటి ద్రవం కారుతుంది. నోటి నుంచి ఎక్కువ లాలాజలం కారుతుంది. గొర్రె పిల్లలలో వ్యాధి ప్రభావం ఎక్కువ ఉండటం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తాయి. పాలు తాగేటప్పుడు తల్లి గొర్రెకు సంక్రమించి పొదుగుకు గజ్జి వస్తుంది.

చికిత్స: పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో గాయాలను శుభ్రం చేయాలి. పొక్కులపైన 5 శాతం సల్ఫేట్‌ను పూయాలి. గొర్రెలకు గంజిని ఆహారంగా అందించాలి.

నివారణ: వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి వేరు చేసి చికిత్స చేయాలి. పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలి.



మేతకు వెళ్తున్న గొర్రెల మంద



చనిపోయిన గొర్రె పిల్ల

అమ్మతల్లి(బొబ్బరోగం): సూక్ష్మజీవుల వలన గొర్రెల్లో చలికాలంలో సంక్రమించే అంటువ్యాధి. దీని వలన శరీరంపై పొక్కులు వస్తాయి. ఈ వ్యాధి సోకిన పెద్ద జీవాల్లో 50 శాతం, పిల్లల్లో 90 శాతం వరకు మరణాలు సంభవిస్తాయి. వ్యాధి ఉన్న గొర్రెలతో కలిసి ఉన్నప్పుడు ఇతర వాటికి నేరుగా స్పర్శ ద్వారా ఈగల, దోమలు, ఇతర కీటకాల ద్వారా కూడా వ్యాపిస్తుంది.

లక్షణాలు: వ్యాధిసోకిన గొర్రెల్లో అధిక జ్వరం, చర్మంపై వెంట్రుకలు తక్కువగా వున్న ప్రదేశాలలో, ముఖం, చెవులు, తొడలు, పొదుగుపై బొబ్బలు వచ్చి శరీరమంతా వ్యాపిస్తుంది. నోటిలోని చిగుళ్లపై పూత వచ్చి పుండ్లు పడతాయి. ముక్కు రంధ్రాలు, పెదవులపై పుండ్లు వచ్చి నిమోనియా కలిగి చిన్న పిల్లలు అతిగా పారుతూ మరణిస్తాయి. చూడు గొర్రెలలో గర్భస్రావం జరుగుతుంది.

చికిత్స: వ్యాధి సోకిన గొర్రెలకు సౌకర్యంగా ఉండేటట్లు చూసి గంజి వంటి ఆహారాన్ని ఇవ్వాలి. పుండ్లకు వేప నూనె లేదా హిమాక్స్ వంటి పూత మందులు పూయాలి.

నివారణ: వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి వేరుచేసి చికిత్స చేయాలి. అమ్మతల్లి టీకా 1 మి.లీ చొప్పున మందలో మిగిలిన గొర్రెలకు చర్మం కింద ఇవ్వాలి.

గుండె నిమ్ము (నిమోనియా): గొర్రెల్లో గుండె నిమ్ము లేదా నిమోనియా వ్యాధి తరచూ వస్తుంది. చలికాలంలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ ఉంటుంది. వైరస్ లేదా ఇతర సూక్ష్మ క్రిములు ద్వారా వ్యాపిస్తుంది.

వ్యాధి లక్షణాలు: జ్వరం, దగ్గు, ముక్కు నుంచి చీమిడి (నీరు కారడం) ఎగ శ్వాస, రాత్రులందు మంద దగ్గరకు వచ్చి ఎక్కువ సంఖ్యలో జీవాలు కంగున దగ్గుతుంటాయి. **రోగ నిర్ధారణ:** చనిపోయిన గొర్రెలను కోసి చూస్తే దొబ్బ గట్టిబడి ఉంటుంది. ఊపిరితిత్తులు కోసి నీటిలో వేస్తే మునుగుతుంది.

చికిత్స: స్టెప్టోపెన్సిలిన్ 4–5 మి.గ్రా లేదా జంటామైసిన్ 2–4 మి.గ్రా కిలో బరువు చొప్పున అందించాలి.

నివారణ: జీవాలుండే పాకను పొడిగా, గాలి వెలుతురు సమృద్ధిగా సోకేటట్టు నిర్మించాలి. దగ్గుతున్న జీవాలను గుర్తించి వీలైనంత త్వరగా చికిత్స చేయించాలి.

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	180	210

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు



సంగారెడ్డి టౌన్: 99854 89901, సంగారెడ్డి రూరల్: 77021 08156, సంగారెడ్డి అర్బన్: 95737 01997, సంగారెడ్డి జోన్: 85019 25249, సదాశివపేట:97053 47294 సదాశివపేట రూరల్: 93464 69540, కొండాపూర్: 99893 26068, హత్నూర: 99669 10336, సంగారెడ్డిక్రైం: 94935 37021

ఎన్‌సీఎల్ యూనియన్ అధ్యక్షుడిగా సత్యనారాయణగౌడ్



హత్నూర(సంగారెడ్డి): మండలంలోని తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులోని ఎన్‌సీఎల్ పరిశ్రమ కార్మిక సంఘం యూనియన్ నూతన అధ్యక్షులుగా సత్యనారాయణగౌడ్ ఎన్నికైనట్లు ఆ సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉపాధ్యక్షులుగా రాములు, ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి, సహాయ కార్యదర్శిగా మల్లేశం, కోశాధికారిగా భాస్కర్‌గౌడ్, శంకర్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు తెలిపారు.

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

బారులు తీరిన భక్తులు

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): భక్తుల గోవింద నామస్మరణ..అన్నమయ్య సంకీర్తనల నడుమ.. శనివారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గల వెంకటేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో పూజలను నిర్వహించేందుకు మండల, పట్టణ ప్రజలు బారులు తీరారు. ఆలయంలో సుప్రభాత సేవ, అభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించి, కలియుగ వెంకటేశ్వరున్ని భక్తులు కనివితీర దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బొకే.. ఓకే..

సంగారెడ్డి టౌన్: పూల బొకేలు కావాలంటే గతంలో హైదరాబాద్‌కు ప్రత్యేకంగా వెళ్లి తీసుకురావాల్సి వచ్చేది. దీంతో బొకే రేటు కంటే ప్రయాణ ఖర్చే ఎక్కువగా ఉండేది. దాన్ని కాపాడుకుంటూ ఇక్కడికి తిరిగి రావాలి మళ్లీ. ప్రముఖులకు ఇచ్చే ముందు తాజాగా ఉంటేనే బొకే ఆకర్షణగా నిలుస్తుంది. ఇప్పుడు సంగారెడ్డి పట్టణ వాసులు బొకే కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పనిలేదు. స్థానికంగా ఉన్న పూల షాపుల్లో సుమారు 20 షాపుల్లో రకరకాల బొకేలను విక్రయిస్తున్నారు. దీంతో బొకే, పుష్పగుచ్చాలు చౌకగా అందుబాటులోకి వచ్చాయి.వీటితో పాటు పెళ్లిళ్లు, తదితర శుభకార్యాలు , పండుగలు, దైవ కార్యాలకు అవసరమైన అన్ని రకాల పూలు వారికి అవసరమైన రీతిలో తయారు చేసి షాపుల్లో సిద్ధంగా ఉంచుతున్నారు. రూ. 50 నుంచి రూ.1500 వరకు పూల దండలు సైతం అందుబాటులో ఉంటాయి. ఆర్డర్‌పై అనేక రకాలు మాలలు, గజమాలలు ఇక్కడ తయారు చేస్తూ ఉంటారు. విడిగా గులాబీ, మల్లే, చామంతి, లిల్లీ , బంతి , తదితర పూలు 24 గంటలు అందుబాటులో ఉంచుతున్నారు. సంగారెడ్డి పట్టణంలో పూలకు మంచి గిరాకీ ఉంటుంది. ఈ వృత్తిపై ఆధారపడి సుమారు 100 కుటుంబాలు జీవిస్తున్నాయి. షాపుల్లో విక్రయిస్తున్న పూలు అల్లడానికి దుకాణాల్లో పని చేస్తున్న వారు ప్రత్యేకమైన సందర్భాల్లో దండలను కూడా అల్లుతుంటారు. ముఖ్యంగా రోజు కౌంటర్ సేల్ ఎక్కువగా అయ్యే మల్లే, చామంతి, కనకాంబరం దండలు పట్టణంలోని కొందరు మహిళలు అల్లి దుకాణ దారులకు ఇస్తుంటారు. కేవలం టైమ్‌పాస్‌ల భావించి అతి తక్కువ ధరకు ఈ పూలను స్థానిక మహిళలు అల్లీ షాపు యాజమానులకు ఇవ్వడంతో గిరాకీ సాఫీగా జరుగుతోంది. ఈ వృత్తితో రోజు వందల రూపాయాలు సంపాదించుకొని జీవనం కొనసాగిస్తున్నారు.







బొకేతో సిద్ధంగా ఉన్న నిర్వాహకుడు

ఆధ్యాత్మిక శోభ

- తెలంగాణ తిరుపతిగా వేంకటేశ్వర ఆలయం
- 16 అడుగుల ఏకశిలా విగ్రహం ప్రత్యేక ఆకర్షణ



మహాలక్ష్మీ గోదాసమేత విరాట్ వేంకటేశ్వర స్వామి ఆలయం

సంగారెడ్డిజోన్: సంగారెడ్డి రోజు రోజుకూ ఆధ్యాత్మికంగా శోభిల్లుతుంది. పెరిగిన సాంకేతిక విప్లవం, చిధ్రమైన ఉమ్మడి కుటుంబాలు, ఉరుకుల పరుగుల జీవితాలతో మనిషి నిత్యం సంఘర్షణనకు గురవుతున్న సందర్భంలో మనఃశాంతి కోసం ప్రజలు ఆధ్యాత్మికం వైపు మొగ్గుచూపుతున్నారు. పట్టణ శివారులోని శ్రీ మహాలక్ష్మీ గోదాసమేత విరాట్ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రజల నుంచి విశేష పూజలు అందకుంటుంది. 400 సంవత్సారాల చరిత్ర కలిగిన ఆలయంకు 2011లో శ్రీ చిన్నజీయర్ స్వామి ఆశీర్వచనంతో జీర్ణోద్ధరణలో భాగంగా 16 ఆడుగుల ఏకశిల విగ్రహం మహాలక్ష్మీ, గోదాదేవి సమేతంగా ప్రతిష్టించారు. ప్రతి ఏటా ధనుర్మాస వేడుకల, ఆలయ వార్షికోత్సవం, ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి శనివారం దాసంజనేయ స్వామి ఆలయంలో హోమం నిర్వహించడం ఇక్కడి సాంప్రదాయం. ఆలయంలోకి ప్రవేశించగానే తిలకాధారణ, మహిళలు గాజులు వేసుకునేలా వాలంటీర్లు ప్రోత్సాహిస్తారు. ధనుర్మాసం ప్రత్యేక పూజల్లో భాగంగా ఈ నెల 5 నుంచి 9 వరకు ఆధ్యాయనోత్సవం ను , నమ్మాళ్‌వార్‌కి పరంపద ఉత్సవం , విశేష అర్చనలు జరుగుతున్నాయి.

దినదిన ప్రవర్ధమానమై తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందుతుంది ఈ దేవాలయం.ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉత్సవ విగ్రహాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులను భాగస్వామ్యం చేసి సనాతన సాంప్రదాయ పరిరక్షణ కోసం జై శ్రీమన్నారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ వారు నిత్యం కృషి చేస్తున్నారు.

గాలిపటాల సందడి షురూ



సంగారెడ్డి టౌన్: సంక్రాంతి అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది గాలిపటాలు . గాలిపటం ఎగరవేస్తే వచ్చే ఆనందం సరదా మరొక ఆట తీర్చలేదు. సెలవులు వచ్చాయంటే చిన్న, పెద్దా అని తేడా లేకుండా లేకుండా అందరూ పండగ వేళ పతంగులు ఏగుర వేస్తుంటారు. భవనాలపై నిలబడి కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలసి సంతోషాన్ని పంచుకుంటారు. ఊరు, వాడ, పట్టణం, గల్లీ అనే తేడా లేకుండా పిల్లల సందడి మొదలవుతుంది. ఈ ఏడాది కూడా పిల్లలు, పెద్దలు పతంగులు సరదగా ఎగరవేస్తున్నారు. రకరకాల గాలిపటాలను ఎగురవేస్తూ సెలవును ఎంజాయ్ చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటైన దుకాణాల్లో గాలిపటాలు కొనుగోలు చేయడంలో చిన్నారులు, పెద్దలు, యువకులు నిమగ్నమైపోయారు. విభిన్న రంగులు పలు రూపాల్లో పతంగులు సంగారెడ్డి మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. రూ. 5 నుంచి రూ.50 వరకు 70 ధరలలో పలు రకాల పతంగులతో పాటు చెరక, దారం, మాంజాలు అందుబాటులో ఉన్నాయి. గాలిపటాలు ఎగురవేసే సమయంలో పరిసరాలను సైతం మర్చిపోయి ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సందర్భంగా ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త వహించి వీలైనంతగా మైదాన ప్రాంతంలో ఎగురవేయాలని పలువురు సూచిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల సమయంలో గాలిపటాలు ఎగురవేయడం వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుంది.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

డాన్‌బాస్కో యాజమాన్యంపై చర్యలకు డిమాండ్

నారాయణఖేడ్: డాన్‌బాస్కో పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెంకటి కుమార్ డిమాండ్ చేశారు. నారాయణఖేడ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంగారెడ్డి జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా పాఠశాలను ఏర్పాటు చేయడమే కాకుండా అనుమతి లేకుండా పాఠశాలను నడిపిస్తున్నట్లు ఆరోపించారు. ఫిట్‌నెస్‌లేని బస్సును నడుపుతూ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. బస్సు ప్రమాదానికి బాధ్యులను చేస్తూ పాఠశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో అర్హతలేని టెన్త్, ఇంటర్ చదివిన వారితో నిర్వహిస్తున్నారని ఆరోపించారు. బాచేపల్లిలో ఉన్న పాఠశాల 161 నెంబరు జాతీయ రహదారిపై ప్రమాదకర ప్రదేశంలో ఉందన్నారు. పాఠశాల యాజమాన్యం నిర్వాకంపై విద్యార్థుల తల్లిదండ్రులను ఏకంచేసి ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సుధాకర్, రవి, నవీన్, ప్రదీప్ పాల్గొన్నారు.


రుణాలు తిరిగి చెల్లించాలి

డిప్యూటీజనరల్ మేనేజరు జనార్దన్

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామాల్లోని రైతులు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించాలని డీసీసీబీ డిప్యూటీ జనరల్ మేనేజరు జనార్దన్ సూచించారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని డీసీసీబీ బ్యాంకును శనివారం ఆయన తనిఖీ చేశారు. బ్యాంకులో రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీబీ బ్యాంకు పరిధిలోని తీసుకున్న రుణాలు కొన్ని చోట్ల బకాయిలు ఏర్పడ్డాయని, వాటి వసూలుకు ప్రత్యేకంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 8 బృందాలు ఏర్పడి వసూలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకుని తిరిగి చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక బ్యాంకు మేనేజరు ఖలీమోద్దీన్, బ్యాంకు సిబ్బంది ఉన్నారు.



బ్యాంకు రికార్డును తనిఖీ చేస్తున్న డీజీఎం



జాజు దర్వాజలు

ప్రస్తుత కాలంలో ఏ ఇంటికి చూసినా వివిధ రకాల పెయింట్లు వేస్తున్నారు. దర్వాజలకు అనేక కలర్లు ఆకట్టుకునే విధంగా వేస్తున్నారు. పాత రోజుల్లో ఇంటికి సున్నం వేసి, దర్వాజాలకు జాజు రుద్దేవారు. నివాసం పూరి గుడిసె లేదా పెద్ద బంగళా అయినా సున్నం, జాజు తప్పనిసరిగా వాడేవారు. క్రమంగా వాటి వాడటం పూర్తిగా మానేశారు. అందోల్‌లో ఓ ఇంటికి ఇలా జాజు వేసిన తలుపులు కనిపించి పాత రోజులను జ్ఞప్తికి తెచ్చాయి.

- సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

సీపీఎస్ వద్దు.. పాత పెన్షనే ముద్దు

- నేడు చలో గజ్వేల్
- అయుత ధర్మదీక్షకు తరలి వెళ్లనున్న సీపీఎస్ బాధ్యులు

కొండాపూర్(సంగారెడ్డి): ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానాన్ని సాధించుకోవాలనే లక్ష్యంతో ఈ నెల 7న గజ్వేల్‌లో ఆయుత ధర్మదీక్ష పేరుతో సీపీఎస్ ఉద్యోగులు 10 వేల మందితో ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టనున్నారు. ఇందు కోసం సంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో వెళ్లేందుకు ఉద్యోగులందరూ సన్నద్ధమవుతున్నారు. గతంలోను సెప్టెంబర్ 1 సీపీఎస్ విధానం అమలైన రోజును విద్రోహదినంగా పాటించి జిల్లా కేంద్రాలలోని కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఒక రోజు నిరసన దీక్ష చేశారు. పదవీ విరమణ అనంతరం తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు తమ జీవితానికి భరోసా లేకుండా పోతుందనే అభిప్రాయం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో వ్యక్తమౌతోంది. 2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకమైన ప్రభుత్వ ఉద్యోగులంతా సీపీఎస్ విధానంలోకి వస్తారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి సమయంలో పార్ట్‌టైం వర్కర్లకు రెగ్యులరైజ్ చేయడంతో ఉద్యోగ కాల పరిమితి తక్కువగా వుండడంతో 5 సంవత్సరాలకే విరమణ పొందిన ఉద్యోగులు కూడా చాలా మంది ఉన్నారు. ఈ కొత్త పెన్షన్ స్కీం వల్ల అతని ఖాతాలో డబ్బులు తక్కువగా వుండడం వల్ల చాలా మంది సీపీఎస్ కిందిస్థాయి ఉద్యోగులకు పింఛన్ రూ. 1000 లోపు వస్తుంది. దీంతో విరమణ సమయం తరువాత కుటుంబం గడవడానికి వేరే పనులు చేయక తప్పని పరిస్థితి నెలకొంటుంది. 58 ఏళ్ళకే రిటర్మెంట్ అయినప్పటికీ సీపీఎస్ విధానంలో పెన్షన్ 60 ఏళ్లకు ప్రారంభమై కేవలం 70 సంవత్సరాల వరకు మాత్రమే వస్తుంది. అదేవిధంగా ప్రస్తుతం సీపీఎస్ విధానంలో ఉద్యోగికి హెల్త్‌కార్డు కూడా లేకపోవడం గమనార్హం. దీంతో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గత 12 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పోరాడుతూనే వున్నాయి.



జహీరాబాద్‌లో ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను విడుదల చేస్తున్న టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఉద్యోగులు (ఫైల్)

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎనలేని నష్టం వాటిల్లుతుంది. ఉద్యోగ విరమణ తరువాత ఎంత పింఛన్ వస్తుందో కూడా తెలియని పరిస్థితి వుంది. కుటుంబ పోషణ కోసం వృద్ధాప్యంలో ఇతర పనులకు వెళ్లాల్సి వస్తుంది. ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

– పోల శ్రీనివాస్, టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

అసెంబ్లీలో తీర్మానం చేయాలి



ఉద్యోగుల భవిష్యత్తు దృష్ట్యా నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి.పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో మాదిరిగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఇందుకోసం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలన్నీ కలిసికట్టుగా పోరాడాలి.

– మాణయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు

దీక్షకు సంపూర్ణ మద్దతు



నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనీ కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు చేపట్టిన అయుత ధర్మదీక్షకు టీపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం. విరమణ తరువాత ఉద్యోగులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగులకు ప్రభుత్వం అండగా నిలవాలి

– సోమశేఖర్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

సాక్షి
సంగారెడ్డి | ఆదివారం | జనవరి | 7 | 2018
స్థానికం
7

Pravasi Bharatiya Divas
Ministry of External Affairs
Government of India

తెలంగాణ ఆడపడుచులు ఉన్నత చదువులు చదివి.. ఉద్యోగాల నిమిత్తం విదేశాల్లో స్థిరపడినా జన్మనిచ్చిన గ్రామాలకు చేయూత అందిస్తున్నారు. పల్లె కుటుంబాల నేపథ్యం, చిన్ననాటి జ్ఞాపకాలు మరచిపోకుండా తమ ప్రాంత విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ.. గ్రామాల్లో ప్రాథమిక విద్య బలోపేతం కోసం డిజిటల్ విద్యా బోధనకు శ్రీకారం చుడుతున్నారు. అంతేకాదు తెలంగాణ సంస్కృతిని నలుదిశలా వ్యాప్తి చెందేలా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నారు.

- పుట్టిన ఊరును మరువని ఆడపడుచులు
- విదేశాల్లో బతుకమ్మ సంబరాల నిర్వహణ
- చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి చేయూత



లండన్‌లో బతుకమ్మలతో తెలంగాణ ఆడపడుచులు

జనగామ కల్యాణి (అమెరికా)



తెలంగాణం

Weekend

హుస్నాబాద్‌రూరల్:

హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన జనగామ నారాయణరావు కుమార్తె కల్యాణి దంపతులు అమెరికాలో వైద్యవృత్తిలో స్థిరపడ్డారు. కల్యాణి తండ్రి నారాయణరావుది పేద కుటుంబం. అయినప్పటికీ ఆమెను కష్టపడి డాక్టర్‌ని చేశారు. కల్యాణి అమెరికాలో ఉన్నత చదువులు చదివి అక్కడే స్థిరపడ్డారు. తండ్రి ఆశయాలు నెరవేర్చేందుకు గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆమె ప్రొజెక్టర్ అందించడంతో పాటు ఆంగ్లమాధ్యమంలో డిజిటల్ విద్యా బోధనకు కృషి చేస్తున్నారు. నాన్న సూచన మేరకు 4, 5, 6, 7 తరగతుల్లో ప్రతిభ చూపించే విద్యార్థులకు ఏటా రూ.10 వేల నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. భవిష్యత్తులోనూ పుట్టిన ఊరు అభివృద్ధికి మరింత సేవా చేస్తానని కల్యాణి చెబుతున్నారు.

‘టాక్’ అధ్యక్షురాలిగా...

కట్కూర్ గ్రామానికి చెందిన శ్రీమతి కంది పవిత్రారెడ్డి తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్‌డమ్ (టాక్) అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా అక్కడే స్థిరపడ్డారు. తెలంగాణ ఉద్యమంలోనూ పాల్గొన్న పవిత్రారెడ్డి.. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బతుకమ్మ ఉత్సవాలను తెలంగాణ అసోసియేషన్ తరుపున ఘనంగా నిర్వస్తున్నారు. వరంగల్ రూరల్ జిల్లా దిగ్గొండి మండలం తిమ్మంపేట గిరిజన తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ అందించారు. పుట్టిన ఊరు అక్కన్నపేట మండలం కట్కూర్. అక్కడి పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ అందించారు. అదే గ్రామానికి చెందిన పేద విద్యార్థి సివిల్ కోచింగ్ కోసం రూ.15 వేల ఆర్థిక సహాయం చేశారు.


లండన్‌లో బతుకమ్మతో పవిత్రారెడ్డి, టాక్ అధ్యక్షురాలు


గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో కల్యాణి అందించిన ప్రొజెక్టర్


విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న జె.నారాయణరావు


కట్కూర్‌లో పేద విద్యార్థికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్న పవిత్రారెడ్డి

జనవరి 9: ప్రవాస భారతీయ దినోత్సవం

మహిళలతో సునీతారెడ్డి



సునీతారెడ్డి సేవ

- విదేశీగడ్డపై బతుకమ్మ
- ఆటను పరిచయం చేసిన ఎన్‌ఆర్‌ఐ

జగదేవ్‌పూర్(గజ్వేల్): తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆఫ్ సింగపూర్(టీసీఎస్ఎస్) ఆధ్వర్యంలో సింగపూర్ తెలుగు సమాజం(ఎస్‌టీఎస్) సహకారంతో జరిగిన బతుకమ్మ సంబరాల్లో తెలంగాణ ప్రవాస స్త్రీ శక్తి అవార్డు గ్రహీత(అలిరాజ్‌పేట) సునీతారెడ్డి పాల్గొన్నారు. ఉద్యోగరీత్యా ఆమె అమెరికాలో స్థిరపడ్డారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఏటా బతుకమ్మ పండుగను అక్కడున్న తెలుగు వారితో కలిసి ఘనంగా నిర్వహిస్తున్నారు. క్రమంలో గత ఏడాది అమెరికా తెలంగాణ అసోషియేషన్ ఆమెకు ప్రవాస స్త్రీ శక్తి అవార్డు అందించారు. గతేడాది సెప్టెంబర్ 23వ తేదీన 1500 మందితో కలిసి బతుకమ్మ నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ ఆడబిడ్డలతో పాటు పంజాబీలు, సింగపూర్‌లో స్థిరపడిన తమిళులు పాల్గొన్నారు. సింగపూర్‌లోని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తున్న సునీతారెడ్డిని ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అభినందించారు.


సునీతారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జనవరి 9: ప్రవాస భారతీయ దినోత్సవం

పుట్టిన ఊరికి సేవ చేయాలని..



నర్సాపూర్: పుట్టి, పెరిగిన ఊరును మరువకూడదు అంటారు. అందుకే సేవ చేయాలని అనుకున్నా. నా కూతురు జెన్యా పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళలకు కుట్లు, అల్లికలు నేర్పిస్తున్నా. హైదరాబాద్‌లో యువతీ, యువకులకు పలు అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నా.

– శ్వేతారెడ్డి, జెన్యా ఫౌండేషన్ ఛైర్మన్

నర్సాపూర్‌లో కలెక్టర్ రోనాల్డ్‌రోస్‌చే కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్వేతారెడ్డి(ఫైల్)

నా వంతుగా సహకారం



గ్రామంలో నిర్మించిన బస్‌షెల్టర్, (ఇన్‌సెట్‌లో) చర్ల అంజిరెడ్డి

కోహీర్(జహీరాబాద్):పుట్టి, పెరిగిన సొంత గ్రామానికి సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉంది. మా తమ్ముడు వెంకట్‌రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. గ్రామంలో బస్‌షెల్టర్ నిర్మించాం. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందచేస్తున్నాం. గ్రామంలో నిర్వహించే అభివృద్ధికి ఎప్పుడూ మా సహకారం ఉంటుంది.

– చెర్ల అంజిరెడ్డి

స్వంతూరి సేవలో..

వారంతా మారుమూల పల్లెల్లో జన్మించి.. మట్టి వాసనల మధ్య పెరిగారు. కష్టపడి ఉన్నత చదువులు చదివి.. విదేశాలలో స్థిరపడ్డారు. దశాబ్దాలుగా కన్న ఊరికి, బంధువులకు దూరంగా ఉంటున్నారు. అయినా, మాతృభూమిపై ప్రేమను చాటుతూనే ఉన్నారు. సంపాదించిన దాంట్లో కొంత భాగం గ్రామాభివృద్ధికి, పేద విద్యార్థుల కోసం ఖర్చు చేస్తున్నారు. సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి తదితర అంశాల్లో గ్రామాలకు చేయూత అందిస్తున్న ప్రవాస భారతీయులపై ప్రత్యేక కథనాలు..

– సాక్షి, నెట్‌వర్క్

ఎన్‌ఆర్‌ఐ శ్వేతారెడ్డి 'శిక్షణ'

- మహిళలు, యువతులకు కుట్టు, కంప్యూటర్ విద్య
- రెండేళ్లుగా నర్సాపూర్‌లో శిక్షణ కేంద్రం నిర్వహణ
- భర్తతో కలిసి అమెరికాలో ఉద్యోగం చేస్తూ సేవలు



శిక్షణ కేంద్రంలో కుట్టు పని నేర్చుకుంటున్న మహిళలు

నర్సాపూర్: భర్తతో కలిసి అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉద్యోగం చేస్తూ.. సొంత ఊరికి సేవ కొంతైనా సేవ చేయాలన్న లక్ష్యంతో స్థానిక మహిళలు, యువతుల కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు శ్వేతారెడ్డి. ఇందుకు సంబంధించిన వివరాలు..

నర్సాపూర్‌కు చెందిన నీరంజన్‌రెడ్డి, రాజమణి దంపతులకు ముగ్గురు సంతానం. మొదటి సంతానం శ్వేతారెడ్డి. భర్త జగదీశ్వర్‌రెడ్డితో కలిసి అమెరికాలోని కాలిఫోర్నియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. కాగా, పుట్టి పెరిగిన ఊరికి సేవా చేయాలన్న తలంపుతో తన పెద్ద కుమార్తె జెన్యా పేరిట 2016 మేలో ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. నర్సాపూర్‌తో పాటు హైదరాబాద్‌లో సైతం సేవా కార్యక్రమాలకు అదే సంవత్సరంలో శ్రీకారం చుట్టారు.


నర్సాపూర్‌లో కుట్టు శిక్షణ కేంద్రం

ఆసక్తి ఉన్న యువతులు, మహిళల కోసం జెన్యా ఫౌండేషన్ నర్సాపూర్‌లో 2016 మే 28న కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ని అప్పటి కలెక్టర్ రోనాల్డ్‌రోస్ ప్రారంభించారు. ఇటీవల కంప్యూటర్‌పై ప్రాథమిక శిక్షణ సైతం అందజేస్తున్నారు. అంతే కాదు హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో యువతీ, యువకులకు స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులు, కెరీర్ డెవలప్‌మెంట్ గైడెన్స్‌పై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు.

ఐదు బ్యాచ్‌లకు శిక్షణ

నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రంలో ఇప్పటి వరకు ఐదు బ్యాచ్‌లకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. ఇక్కడ నర్సాపూర్‌కు చెందిన ఇద్దరు మహిళలను శిక్షకులుగా నియమించారు. ఒకరు కుట్టు పని నేర్పిస్తుండగా.. మరొకరు కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నారు. కాగా, కుట్టు శిక్షణలో ఒక్కో బ్యాచ్‌లో 30 మంది మహిళలకు నాలుగు నెలల పాటు తర్ఫీదు ఇస్తున్నారు. ఇందుకోసం కేంద్రంలో నాలుగు కుట్టు మిషన్లు ఏర్పాటుచేశారు. కంప్యూటర్ శిక్షణలో సైతం పలువురు యువతులు చేరారు.

శిక్షణ బాగుంది



కుట్టు శిక్షణను మహిళలు, యువతులు ఆసక్తితో నేర్చుకుంటున్నారు. ఒక్కో బ్యాచ్‌లో 30 మందికి శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికి ఐదు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చాం. మొదటి, రెండో బ్యాచ్‌ల్లో శిక్షణ పొందినవారు తమ ఇళ్లల్లోనే దుస్తులు కుడుతూ ఆర్థికంగా ఎదుగుతున్నారు.

– రజని, కుట్టు శిక్షకురాలు

చాలామందికి ఆసక్తి



శిక్షణ కేంద్రంలో బట్టల కటింగ్, కుట్లు, అల్లికలు బాగా నేర్పుతున్నారు. ఉచితంగా నేర్పడంతో చాలామంది రావడానికి ఆసక్తి చూపుతున్నారు. నేను రెండు నెలలుగా ఇక్కడ శిక్షణ పొందుతున్నా. కొంత పని వచ్చింది. ఉచితంగా నేర్పిస్తున్నందుకు శ్వేతారెడ్డికి కృతజ్ఞతలు.

– అఫియా నిషాద్, శిక్షణ పొందుతున్న యువతి



దుస్తుల కటింగ్ నేర్చుకుంటున్న మహిళలు

బడికి ప్రొజెక్టర్ అందజేత

జగదేవ్‌పూర్(గజ్వేల్): చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయడంలో సంతృప్తి ఉందని సీఎం దత్తత గ్రామం నర్సన్నపేట గ్రామస్తుడు మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్, ప్రొజెక్టర్ అందించారు. ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ రాంచంద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పుట్టిన గ్రామానికి సేవ చేయాలన్న లక్ష్యంతో పాఠశాలకు కంప్యూటర్, ప్రొజెక్టర్ అందించానన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్నా.. గ్రామాభివృద్ధికి ఎప్పుడూ తన వంతుగా సహాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ టీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు గుండా రంగారెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.



పాఠశాలలో ప్రొజెక్టర్‌ను ప్రారంభిస్తున్న రాంచంద్రం తదితరులు

గ్రామాభివృద్ధిలో 'నాగరాజు'





ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాగరాజు నిర్మించిన లైబ్రరీ

సిద్దిపేటజోన్/చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలం చెర్ల అంకిరెడ్డిపల్లికి చెందిన ఎర్రమరాజు నాగరాజు ప్రాథమిక విద్యాభ్యాసం గ్రామంలోనే కొనసాగింది. సిద్దిపేటలో పీయూసీ చేశారు. ఇదే సమయంలో వైద్య వృత్తిపై ఆసక్తితో మెడిసిన్‌లో చేరారు. 1971లో ఉస్మానియాలో ఎంబీబీఎస్ పూర్తి చేయడంతో పాటు కాకతీయ వర్సిటీ నుంచి ఎండీ పట్టా పొందారు. అనంతరం 1974లో అమెరికాలో సైక్రియాట్రిస్ట్ కోర్సు పూర్తి చేసి.. అక్కడే స్థిరపడ్డారు. ప్రభుత్వ వైద్యుడిగా సుదీర్ఘ కాలం పని చేసిన నాగరాజు.. పదవీ విరమణ పొందినప్పటికీ అమెరికాలోనే ప్రైవేటుగా సేవలు అందించారు. 1971లో అనాటమీ గోల్డ్ మెడలిస్టుగా ఉస్మానియా నుంచి అందుకున్నారు. నాగరాజు పెద్దమ్మాయి హైదరాబాద్‌లో, చిన్నమ్మాయి యూఎస్‌లో స్థిరపడ్డారు.

అనేక సేవా కార్యక్రమాలు

వైద్యుడిగా సంపాదనతో పాటు సంఘంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన నాగరాజుకు అంకిరెడ్డిపల్లికి సేవ చేయాలని సంకల్పించారు. ఈక్రమంలో 1996లో గ్రామంలో ప్రైమరీ పాఠశాల కోసం తన వంతుగా రూ.60 వేలు వెచ్చించి అప్పట్లోనే స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామస్తులకు అంకితమిచ్చారు. రూ.16 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించారు. వందలాది మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు వైద్య సేవలు అందిస్తున్నారు. సిద్దిపేటలో తన గురువు వేముగంటి నర్సింహాచార్యులు పేరిట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.12 లక్షలతో మోడ్రన్ లైబ్రరీ ఏర్పాటు చేయించారు. జిల్లాలోనే ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ డిజిటల్ లైబ్రరీని మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు నిర్మించారు. దేవుడిచ్చిన దాంట్లో కొంత ఖర్చు చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందని నాగరాజు 'సాక్షి'తో పేర్కొన్నారు.

చిరాగ్‌పల్లికి 'ఉజ్వల' భరోసా

సొంతూరికి సేవలందిస్తున్న ఉజ్వల్‌రెడ్డి



ప్రభుత్వ పాఠశాలకు ల్యాప్‌టాప్‌లు బహూకరణ

జహీరాబాద్: మండలంలోని చిరాగ్‌పల్లికి చెందిన ఎస్.ఉజ్వల్‌రెడ్డి స్వగ్రామానికి పలు సేవలందిస్తున్నారు. దశాబ్ద కాలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉజ్వల్‌రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. గ్రామంలో మంచినీటి సరఫరా కోసం మూడు ట్యాంకర్లు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయించారు. పలు దఫాలుగా ఆరు బోరు బావులు తవ్వించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మూడు ల్యాప్‌టాప్‌లు బహూకరించారు. రూ.2 లక్షల వ్యయంతో గ్రామంలో ఉన్న మురుగు కాల్వల వెంబడి ప్రహరీ నిర్మించారు. యువత కోసం యూత్ క్లబ్, ఆట సదుపాయాలు కల్పించారు. బూర్దిపాడ్ గ్రామంలోని పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులు మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్లేట్లు అందించారు. మాడ్గి, చిరాగ్‌పల్లి, బూర్దిపాడ్ గ్రామాల్లో ప్రార్థనా మందిరాల కోసం ఆర్థిక సహాయం అందించారు. బూర్దిపాడ్ గ్రామానికి చెందిన టాపర్ విద్యార్థులకు ఏటా స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నారు. అంతే కాకుండా చిరాగ్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. చిరాగ్‌పల్లి గ్రామంలో వంద మందికి గ్యాస్ కనెక్షన్లు అందించారు.

మరిన్ని సేవలు



గ్రామానికి మరిన్ని సేవలు అందిస్తా. సేవా కార్యక్రమాలతోనే జీవితానికి సార్థకత చేకూరుతుంది. అమెరికాలో స్థిరపడినా సొంతూరిపై మమకారంతో ఈ సేవాకార్యక్రమాలు చేస్తున్నా. మా గ్రామస్తులు సంతోషంగా ఉండేందుకు నా వంతుగా అభివృద్ధి పనులు చేపడుతున్నా.

– ఉజ్వల్‌రెడ్డి



గ్రామంలో తవ్వించిన బోరును ప్రారంభిస్తున్న ఉజ్వల్‌రెడ్డి(ఫైల్)

'చర్ల' కుటుంబం ఔదార్యం

- గ్రామంలోని విద్యార్థులకు ప్రోత్సాహకాలు
- బస్‌షెల్టర్ నిర్మాణంతో పాటు పలు సేవలు

కోహీర్(జహీరాబాద్): కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన 'చెర్ల' కుటుంబ సభ్యులు గ్రామంలో అభివృద్ధి పనులు, విద్యార్థుల చదువులపై దృష్టి పెట్టి అందరి మన్ననలు పొందుతున్నారు. గ్రామానికి చర్ల రాంరెడ్డి, రత్నమ్మ దంపతులకు నలుగురు సంతానం. వారిలో వెంకట్‌రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. అంజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్నారు. తండ్రి దివంగత చర్ల రాంరెడ్డి జ్ఞాపకార్థం గ్రామానికి సేవ చేయాలని వెంకట్‌రెడ్డి నిశ్చయించుకున్నారు. ఈక్రమంలో తన కుటుంబ సభ్యుల సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఐదేళ్ల క్రితం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఇద్దరిద్దరు చొప్పున ప్రతిభ చూపిన 10 మందిని ఎంపిక చేసి రూ.2,500 చొప్పున నగదు పురస్కారాలు అందిస్తున్నారు. అంతేకాకుండా పదో తరగతిలో మండలస్థాయిలో టాప్ ర్యాంక్ సాధిస్తే రూ.10 వేలు నగదు పురస్కారం ఇస్తామని వెంకట్‌రెడ్డి ప్రకటించారు. హరితాహారంపై విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మొక్కలు నాటిన విద్యార్థులకు రూ.500 ప్రోత్సాహక బహుమతిగా అందిస్తున్నారు. ఏటా ఆగస్టు 15న బిలాల్‌పూర్ పాఠశాలలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని.. విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు ప్రశంసాపత్రాలు, మిఠాయిలు పంచిపెడుతున్నారు. ప్రయాణికులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో 2015లో రూ.5 లక్షల వ్యయంతో బస్‌షెల్టర్ నిర్మించారు. గ్రామ శివారులోని పోచమ్మ ఆలయానికి ప్రహరీ నిర్మించారు. పాఠశాలలో నిర్వహించే అభివృద్ధి పనుల్లో 50 శాతం నిధులు అందజేస్తామని 'చర్ల' కుటుంబసభ్యులు హామీ ఇచ్చారు.

పోటీ పెరిగింది

'చర్ల' కుటుంబసభ్యులు ప్రోత్సాహక బహుమతులు అందచేయడంతో మా మధ్య పోటీ పెరిగింది. తరగతిలో టాపర్లుగా నిలిచినవారికి ఆగస్టు 15న నగదు పురస్కారాలు అందిస్తున్నారు. దీంతో అందరం పోటీ పడి మరీ చదువుతున్నాం. నేను కూడా పురస్కారం అందుకున్నా.

– అనూష, ఎనిమిదో తరగతి విద్యార్థిని





విద్యార్థులకు నగదు పురస్కారం అందచేస్తున్న చర్ల కుటుంబం

'డిజిటల్' చదువులకు చేయూత



గుర్రాలగొందిలో డిజిటల్ తరగతి గది



కుటుంబంతో రాగి గంగారాం

సిద్దిపేటజోన్/చిన్నకోడూరు: రాగి గంగారాం ప్రాథమిక విద్యను చిన్నకోడూరు మండల పరిధిలోని గుర్రాలగొందిలో కొనసాగించి.. ఉన్నత విద్యను సిద్దిపేటలో కొనసాగించారు. ఉస్మానియాలో ఎంబీబీఎస్ పూర్తిచేశారు. పైచదువులకు అమెరికాలో అవకాశం రావడంతో అక్కడే స్థిరపడ్డారు. ఈక్రమంలో తాను పుట్టి పెరిగిన గుర్రాలగొంది గ్రామంపై మమకారంతో గంగారాం అమెరికా నుంచే గ్రామాభివృద్ధికి నిధులు అందజేస్తున్నారు. గ్రామంలో విద్యార్థుల కోసం రూ.16 లక్షలు వెచ్చించి.. డిజిటల్ తరగతి గదులు నిర్మింపజేశారు. అదేవిధంగా జిల్లాలో పలు కార్యక్రమాలు చేస్తున్నారు. విద్యార్థులకు పుస్తకాలు, పాఠశాలలకు బెంచీలు అందిస్తున్నారు.

విద్యార్థులకు వెజ్ బిర్యానీ

'మక్తభూపతిపూర్'లో కొత్త మెనూ

మెదక్‌రూరల్: కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు తెలంగాణ విద్యాశాఖ మధ్యాహ్న భోజన మెనూలో మార్పులు తీసుకొచ్చింది. ఈ మేరకు మెదక్ మండలం మక్తభూపతిపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో మెనూలో మార్పులు జరిగాయన్నారు. దీంతో ప్రతి శనివారం వెజ్ బిర్యానీ అందిస్తామని చెప్పారు. ఇప్పటికే వారంలో మూడు ఉడకబెట్టిన గుడ్లు, కూరగాయలు భోజనం పెడుతున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ రాములు ఉన్నారు.



విద్యార్థులకు వెజ్ బిర్యానీ వడ్డిస్తున్న సిబ్బంది

ఇష్టారాజ్యం

- విధులకు సక్రమంగా హాజరుకాని సిబ్బంది
- అస్తవ్యస్తంగా అల్లాదుర్గం ఆరోగ్య కేంద్రం



మధ్యాహ్నం 2 గంటలకు ఖాళీగా ఉన్న ల్యాబ్



పీహెచ్‌సీలో సోమవారం 2 గంటలకు ఖాళీగా ఉన్న డాక్టర్ గది

అల్లాదుర్గం(మెదక్): గ్రామీణులకు వైద్య సేవలు సక్రమంగా అందించేందుకు ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయి. ఈక్రమంలో ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్‌సీ) ఏర్పాటయ్యాయి. ఆరోగ్య కేంద్రాల్లోనే ప్రసవాలు జరగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్లు సైతం అందిస్తోంది. ఇంత చేస్తున్నా గ్రామీణ ప్రాంత పేదలకు వైద్యం సక్రమంగా అందడం లేదు. ఉదయం 9 గంటలకు రావాల్సిన సిబ్బంది 10 గంటల తర్వాతే విధులకు హాజరవుతూ.. మధ్యాహ్నం 2 గంటలకే వెళ్లిపోతున్నారు. ఇదీ అల్లాదుర్గం ఆరోగ్య కేంద్రం దుస్థితి.

2 గంటల వరకు మాత్రమే..

అల్లాదుర్గం ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు సూపర్‌వైజర్లు, ఫార్మసిస్ట్, స్టాఫ్‌నర్సు, ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్‌లు పనిచేస్తున్నారు. శనివారం 2 గంటల సమయంలో 'సాక్షి' ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా స్టాఫ్‌నర్సు, అటెండర్ మాత్రమే ఉన్నారు. సూపర్‌వైజర్లు గ్రామాలకు వెళ్లినట్టు అటెండర్ చెబుతున్నా.. ఎక్కడికి వెళ్లింది స్పష్టం చేయలేదు. ఇదిలా ఉండగా, సూపర్‌వైజర్లు 2 గంటలకు ఇంటికి వెళ్లిపోయినట్టు స్థానికులు తెలిపారు. ప్రతిరోజు సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని వారంతా చెబుతున్నారు. ఈ విషయమై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందని లేదని తెలిపారు. కాగా, పీహెచ్‌సీలో బయోమెట్రిక్ విధానం అమలు కావడం లేదు.

8 నెలలుగా జీతాలు లేవు

8 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని అల్లాదుర్గం పీహెచ్‌సీ స్టాఫ్ నర్సు జ్యోత్స్న ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు విధులకు హాజరవుతున్నా జీతాలు మాత్రం అందడం లేదన్నారు. ఈ విషయంలో ఎవరూ పట్టించుకోవడం లేదని తెలిపారు.



వామ్మో.. వంకాయే..!

మిరుదొడ్డి(దుబ్బాక): పక్కనున్న చిత్రంలో కనిపిస్తున్నది సొరకాయ అనుకుంటే పొరపాటే! సొరకాయను తలపించేలా అరకిలోకు తక్కువ.. పావు కిలోకు ఎక్కువ బరువున్న ఈ వంకాయ ఆకట్టుకుంటోంది. మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని బోయిని మల్లేశం తన ఇంటి పెరట్లో కూరగాయల మొక్కలు పెంచుతున్నాడు. అందులో ఒక వంగ చెట్టుకు కాసిన కాయ సాధారణ సైజు కంటే.. ఎక్కువగా పెరిగి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

జిల్లా పశు వైద్యాధికారి అశోక్‌కుమార్

మెదక్‌రూరల్: పాడి గేదెలకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని జిల్లా పశువైద్యాధికారి అశోక్‌కుమార్ రైతులకు సూచించారు. శనివారం మెదక్ మండల పరిధిలోని కొంటూరు, ఖాజీపల్లి గ్రామాల్లో 376 పాడిగేదెలకు ఉచితంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులు వ్యాధి బారినపడి మృతిచెందక ముందే గాలికుంటు నివారణ టీకాలు వేయించాలన్నారు. ఈ విషయంలో రైతులు పశువైద్యాధికారుల సూచనలు పాటించాలన్నారు. ఈనెల 13వ తేదీ వరకు పాడిగేదెలకు ఉచితంగా టీకాలు వేస్తామన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఉమామహేశ్వరి తదితరులున్నారు.



పాడిగేదెలకు టీకాలు వేస్తున్న అశోక్‌కుమార్

ఆత్మహత్యలు చేసుకోవద్దు

రాష్ట్ర రైతు రక్షణ సమితి అధ్యక్షుడు శ్రీహరిరావు



పరశురాం కుటుంబాన్ని పరామర్శిస్తున్న శ్రీహరిరావు

వెల్దుర్తి(తూప్రాన్): అప్పుల బాధతో అధైర్యపడి.. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని, ఇబ్బందులుంటే ప్రభుత్వమే ఆదుకునేలా తమ వంతుగా కృషి చేస్తామని రాష్ట్ర రైతు రక్షణ సమితి అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీన అప్పుల బాధతో మండలంలోని కొప్పులపల్లి గ్రామానికి చెందిన పాంబండ పరశురాములు ఆత్మహత్య చేసుకోవడంతో శ్రీహరిరావు.. శనివారం రైతు కుటుంబాన్ని పరామర్శించారు. కొంత ఆర్థిక సహాయం సైతం అందజేశారు. డబుల్ బెడ్‌రూంతో పాటు ఆయన పిల్లల భవిష్యత్తు కోసం రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో 1998వ సంవత్సరం నుంచి నేటి వరకు ఆత్మహత్యలు చేసుకున్న 300 మంది రైతు కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేశామన్నారు. ఆయన వెంట రైతు రక్షణ సమితి నాయకులు వెంకటేశం, సత్యనారాయణ, టీఆర్ఎస్ నాయకుడు కిషన్‌గౌడ్ ఉన్నారు.

'మూడేళ్ల పాలన'పై కరపత్రం

విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి



కరపత్రం విడుదల చేస్తున్న శశిధర్‌రెడ్డి

నిజాంపేట(మెదక్): 'పాలకుడు మొద్దు నిద్రపోతే.. ప్రజల కంటి మీద కునుకుండదు. ముఖ్యమంత్రి అసమర్థుడైతే ప్రజలకు ముప్పు తప్పదు. అవినీతి రాజ్యమేలితే.. దొంగలు దొరలు అవుతారు, పాలకుడు సుఖానికి అలవాటు పడితే ప్రజలు కష్టాల పాలవుతారు.' అనే నినాదంతో శనివారం మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'మూడేళ్ల పాలన-ఒక నియంత' కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కంటే ముందు ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. విడతల వారీగా ఈ నెల 15 తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ హామీలను మండల ప్రజల ముందుంచుతామని తెలిపారు.

హామీలు నిలబెట్టుకోని ప్రభుత్వాలు

కేంద్ర ప్రభుత్వ ఎన్నికల మెనిపెస్టోలో పెట్టిన మూడు హామీలలో ముఖ్యమైనవి.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, దేశవ్యాప్తంగా బ్యాంక్ అకౌంట్‌దారుల ఒక్కో ఖాతాలో రూ.15 వేల రూపాయల జమ, వ్యవసాయ ఉత్పతులకు మద్దతు ధర ఇస్తామని చెప్పి.. విఫలమయ్యారని శశిధర్‌రెడ్డి తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మెనిపెస్టోలో పెట్టిన డబుల్ బెడ్‌రూమ్, ఏకకాలంలో రైతులకు రుణమాఫీ, దళితులకు మూడు ఎకరాల భూపంఫిణీ, ఎస్టీ, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. అంతేకాకుండా కేజీ టు పీజీ ఉచిత నిర్భద విద్య ఊసే లేదని పేర్కొన్నారు. ఎన్నికల మెనిపెస్టోలో లేని మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలకు 2016-17 బడ్జెట్‌లో రూ.1.80 వేల కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఇదిలా ఉండగా, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని శశిధర్‌రెడ్డి చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేవలం సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాలకే వెళ్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అమరసేనారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆర్.పోచయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్, డీసీసీ కార్యదర్శి జి.విఠల్ తదితరులున్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి



గోదాం స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీఓ

టేక్మాల్(మెదక్): సహకార సంఘ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రం టేక్మాల్, పీఏసీఎస్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకొని రైతులు లబ్ధిపొందాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక గోదాం స్థలాన్ని పరిశీలించారు. స్థలం పూర్తిగా కో-ఆపరేటివ్ ఆధీనంలోనే ఉందని చెప్పారు. ఈ స్థలంలో కో-ఆపరేటివ్ గోదాములను నిర్మింపజేస్తామని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తమ పత్రాలను కోర్టుకు సమర్పిస్తామని వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆయన వెంట టేక్మాల్ పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి, వేణుగోపాల్, నాయకులు యాదయ్య, గోవిందాచారి, సాయిలు, సేవ్యానాయక్, శివకుమార్ ఉన్నారు.

నాసిరకంగా 'డబుల్' నిర్మాణాలు

టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మల్లేశం

హవేళిఘణాపూర్(మెదక్): ప్రభుత్వం పేదల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు కె.మల్లేశం ఆరోపించారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సిమెంట్ తక్కువగా వాడుతున్నారని, 16 ఎంఎం ఐరన్ రాడ్స్‌కు బదులు 12 ఎంఎం సైజులు వాడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే నిర్మాణాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బాధ్యులు గోపాల్, సత్తన్న, అశోక్ తదితరులున్నారు.



నాకు నేనే సాటి..

మిరుదొడ్డి(దుబ్బాక): అందంలో నాకు నేనే సాటి అనుకుందేమో ఈ పక్షి.. ఓసారి అద్దంలో చూసుకుంటే పోలా అనుకుందేమో.. అంతే అక్కడే బైక్‌పై దాని దృష్టి పడింది. అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకుంటూ మురిసిపోయింది. అందం మనుషులకే సొంతం కాదు మాకూ.. అన్నట్టుగా ఆసాంతం రెక్కలు విప్పి తన ప్రతిబింబాన్ని అద్దంలో చూసుకుంటూ సంబరపడిపోతున్నట్టుగా ఉంది కదూ.. ఈ దృశ్యం అల్వాలలో కనిపించగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మంది.

వేములఘాట్ దీక్షలకు సంఘీభావం



దీక్షలో కూర్చున్న గ్రామస్తులను సన్మానిస్తున్న దృశ్యం

తొగుట(దుబ్బాక): సాగు భూమి, గ్రామాన్ని కాపాడుకునేందుకు వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన పోరాటానికి ఎన్‌ఆర్‌ఐ గంప వేణుగోపాల్ శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా పోరాటాన్ని కొనసాగించడం గొప్ప విషయమన్నారు. ఈ పోరాటానికి లండన్ లోని ఎన్‌ఆర్‌ఐల మద్దతు ఉంటుందన్నారు. ప్రజలకు నష్టం జరుగకుండా ప్రాజెక్టులు నిర్మించాలని సూచించారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న శ్రీశైలం, ఐలయ్య, మల్లయ్య, బాబు, మల్లారెడ్డిలను ఆయన సన్మానించారు.

హామీలు నిలబెట్టుకుంటాం

రామచంద్రాపురం(పటాన్‌చెరువు): తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచామని నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం రాత్రి భారతినగర్ డివిజన్ పరిధిలో రూ.11కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎల్ఐజీ కాలనీలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల సమయంలో తాము ప్రచారంలో పాల్గొన్నప్పుడు ప్రజలంతా ప్రేమలు పంచారని వారు ఇచ్చిన ప్రేమను నిలబెట్టుకునేందుకే ఇచ్చిన హామీలను నెరవేర్చి ఇప్పుడు వారి ముందుకు వచ్చామని అన్నారు. ప్రజలకు సేవ చేయడం తన అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడిపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నారని చెప్పారు. ప్రధానంగా రాష్ట్రంలోని ప్రతి పల్లెకూ కృష్ణా, గోదావరి జలాలను అందించేందుకు కోట్లాది రూపాయలతో మిషన్‌భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మిషన్‌భగీరథ పథకం కింద రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్లకు రూ. 76కోట్లు, తెల్లాపూర్ గ్రామానికి రూ.40కోట్లు, అమీన్‌పూర్‌కు రూ.75కోట్లు, బొల్లారానికి రూ. 40కోట్ల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. పేదల ఇంటికల నిజం చేసి తీరుతామని, ప్రతి అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని రాయసముద్రం చెరువును మినీట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతామని, ఎన్ని నిధులైనా మంజూరు చేయడానికి తనవంతు కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని చెరువుల్లో మిషన్‌కాకతీయ పథకం కింద పూడిక తీయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఆ చెరువులు నీటితో కళకళలాడుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి, తొంట అంజయ్యయాదవ్, నాగేందర్‌యాదవ్, ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలంయాదవ్, రవీందర్‌రెడ్డి, మా ర్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పుష్పానగేష్‌యాదవ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లెపల్లి సోమిరెడ్డి, నాయకులు ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సంగారెడ్డి క్రైం: సంగారెడ్డి నుంచి మహారాష్ట్రలోని నాందేడ్, అకోలా వరకు జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని టీ మాస్ ఫోరం జిల్లా నాయకులు సాయిలు డిమాండ్ చేశారు. శనివారం ఆయా గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. సంగారెడ్డి మండలంలోని ఫసల్‌వాది, మామిడిపల్లి గ్రామాల్లో అనేక మంది రైతులు రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్నారన్నారు. సంవత్సరానికి రెండు పంటలు పండే విలువైన భూములు కోల్పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. భూములను, ఇళ్లను కోల్పోయే బాధితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీమాస్ నాయకులు శ్రీనివాస్, నరేందర్, గోపాల్, నగేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భారీ సభతో ప్రభుత్వం కళ్లు తెరిపించాలి

17న సదాశివపేటలో నిరుద్యోగ, రైతు గర్జన

సంగారెడ్డి క్రైం: ఈ నెల 17న సదాశివపేటలో రైతు నిరుద్యోగ గర్జన భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు టీ జేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్ తెలిపారు. శనివారం సంగారెడ్డిలో 4వ తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సంగారెడ్డి జిల్లాలోని 121 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని రాష్ట్ర జేఏసీ డిమాండ్ చేస్తుందన్నారు. రైతులు,నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర జేఏసీ చైర్మన్ కోదండరామ్ జిల్లా ఇన్‌చార్జి ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రజా సంఘాల నాయకులు వక్తలు, మేధావులు హాజరవుతున్నట్టు తెలిపారు.

పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

పటాన్‌చెరుటౌన్(పటాన్‌చెరు): పటాన్‌చెరు పట్టణ శివారులోని పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరుగలేదు. ప్రాథమికంగా రూ.5 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. పటాన్‌చెరు పట్టణ శివారులోని స్పిడింగ్ స్టీల్ పరిశ్రమలో శనివారం రాత్రి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సిబ్బంది అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేశారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్‌సర్క్యూట్‌తోనే ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. కాగా పరిశ్రమలో మంటలు వ్యాపించాయని తెలియడంతో పారిశ్రామికవాడలోని కార్మికులు ఆందోళనకు గురయ్యారు. మంటలు అదుపులోకి రాగానే అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఆకునూరు ఉప ఎన్నిక బరిలో ఐదుగురు

చేర్యాల(సిద్దిపేట): ఆకునూరు–1 ఎంపీటీసీ ఉప ఎన్నిక నామినేషన్ల ఉపసంహరణలు శనివారం ముగిశాయి. నామినేషన్ల ప్రక్రియ ముగిసే సమయానికి 9 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఉపసంహరణలకు చివరి రోజైన శనివారం కాంగ్రెస్ అభ్యర్థి సుంకరి శ్రీధర్, టీడీపీ అభ్యర్థులు బోయిని హరికృష్ణ, కోయినేని నర్సయ్య, టీఆర్ఎస్ అభ్యర్థి శిగుల్ల రాజు నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఐదుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. బరిలో నిలిచిన వారిలో శిగుల్ల నర్సమ్మ(టీఆర్ఎస్), తాటికొండ వేణుగోపాల్(కాంగ్రెస్), కంతుల రాజు(సీపీఐ), స్వర్గం శ్రీకాంత్ సీపీఐ(ఎం), అవ్వల్ శ్రీనివాస్(బీజేపీ) ఉన్నారు. ఎన్నిక ఈ నెల 11న జరగనుండడంతో అభ్యర్థులు శనివారం సాయంత్రం నుంచే ప్రచారాన్ని ప్రారంభించారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు జైన సత్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): విద్యారంగ సమస్యలతో పాటు ఉపాధ్యాయులపై సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జైన సత్యం అన్నారు. శనివారం చిన్నకోడూరులో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ రద్దు చేసేవరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గజ్వేల్‌రూరల్: అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ సమీపంలో హైదరాబాద్–ప్రజ్ఞాపూర్ మార్గంలో రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల యాదగిరి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగతో పాటు ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు గోవిందనరేష్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ రహదారిపై టైర్లను తగులబెట్టి నిరసన తెలుపుతున్న సమయంలో అక్కడికి చేరుకున్న ట్రాఫిక్ సీఐ శేషురామ్‌నాయక్ ఎమ్మార్పీఎస్ నాయకులకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింపజేశారు. గజ్వేల్ ఎస్ఐ–2 ప్రసాద్ వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ ఇన్‌చార్జి యాదగిరి, ఎంఎస్ఎఫ్ నాయకులు అంజయ్య, కృష్ణ, నరేష్, ప్రశాంత్, భాను, శ్రీకాంత్, శ్రీరాములు, మహేష్, శైలేష్ పాల్గొన్నారు.

మందకృష్ణమాదిగ అరెస్టు దారుణం

దుబ్బాకరూరల్: న్యాయబద్ధంగా ఉద్యమిస్తున్న మందకృష్ణమాదిగను ప్రభుత్వం అరెస్టు చేయడం దారుణమని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పెద్దమాతరి బాబుమాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దుబ్బాకలో విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టేందుకు అఖిలపక్ష బృందాన్ని సీఎం కేసీఆర్ వెంటనే ఢిల్లీకి పంపించి ఒత్తిడి తేవాలన్నారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టేంత వరకు ఉద్యమిస్తామని తెలిపారు. మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మన సంగారెడ్డి
సాక్షి సంగారెడ్డి
ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
2 కంట్రీస్
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
హలో: సితార
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

'ప్రభుత్వానిది నిరంకుశ ధోరణి'

సంగారెడ్డి టౌన్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని సీఐటీయూ పట్టణ అధ్యక్షులు మెహబూబ్ ఖాన్ ఆరోపించారు . శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ద్వితీయ మహా సభలకు సంగారెడ్డి మున్సిపల్ కార్మికులు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు . ఈ సందర్భంగా మెహబూబ్ ఖాన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేస్తామన్న ముఖ్యమంత్రి మూడేండ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదన్నారు . వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు నర్సింహా , దశరథ్ , రాజు , మల్లికార్జున్ , యాదగిరి , మానయ్య , వెంకట్ , సువర్ణ , మంజుల , లక్ష్మి , రోజమ్మ , శాంతి , వీరమణి , మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు .

ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి

సంగారెడ్డిరూరల్: పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా కృషి చేయాలని ఎల్ఈపీ రాష్ట్ర మానిటరింగ్ అధికారులు గోవర్దన్, కమాల్‌సింగ్ సూచించారు. మండల పరిదిలోని కాశీపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో సమగ్ర ముల్యాంకనం నిర్వహించే విధానాన్ని పరిశీలిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని సదాశివనగర్ ప్రాథమిక పాఠశాలతో పాటు సంగారెడ్డిలోని సంజీవనగర్ ప్రాథమిక పాఠశాలలోనూ రాష్ట్ర పరిశీలకులు వేణుమాధవ శర్మ పర్యటించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు అశోక్, దత్తు, కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత, ఉపాధ్యాయులు అలియాసుల్తానా , మంజులవాణి,యాస్మిన్‌ఫాతిమా, రఫియాసుల్తానా, జైబున్నిసాబేగం, మంజులసీత ,సపురఖానం, ఆఫ్రిన్ ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గ్రామ నమూనా

కొండాపూర్(సంగారెడ్డి): హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌కు చెందిన కొండా లక్ష్మన్ బాపూజీ విశ్వవిద్యాలయం విద్యార్థులు క్షేత్ర స్థాయిలో అవగాహన పెంచుకునేందుకు పొలం బాట పట్టారు. ఇందులో భాగంగా మల్కాపూర్ గ్రామంలో శనివారం గ్రామ నమూనాను రూపొందించారు. గ్రామ నమునాలో నీటి వనరుల కేంద్రాలు, పంట క్షేత్రాలు, నీటి కాలువల వివరాలు, ఇండ్ల సముదాయాన్ని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు.



ఎక్కడి సమస్యలు అక్కడే..

కొండాపూర్(సంగారెడ్డి): కొత్త రాష్ట్రం ఏర్పడి మూడున్నరేండ్లు దాటినా గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదగిరి అన్నారు. మండల పరిధిలోని మారెపల్లి గ్రామంలో శనివారం టీ మాస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో మోసపూరితమైన వాగ్ధానాలు చేసి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.డబుల్ బెడ్‌రూం ఇండ్లు , దళితులకు మూడెకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్య, రైతులకు రుణమాఫీ వంటి పథకాలు రాష్ట్రంలో ఎక్కడా అమలు కావడం లేదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ గ్రామాలలో పారిశుధ్యం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించని పక్షంలో ప్రజలతో మమేకమై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీ మాస్ మండల కన్వీనర్ రాంచందర్, నాయకులు రాజయ్య, బాబురావు, రాజు , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మారెపల్లిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న టీ మాస్ నాయకులు

ప్రభుత్వ బడులను సందర్శించిన రాష్ట్ర బృందం

సదాశివపేటరూరల్(సంగారెడ్డి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న కార్యక్రమాల తీరుతెన్నులను పరిశీలించడానికి శనివారం రాష్ట్ర విద్యా బృందం జిల్లాలో పర్యటించింది.అందులో భాగంగా మండల పరిధిలోని నందికంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, సిద్ధాపూర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి దండు అంజయ్య ఆధ్వర్యంలో 9 మంది సభ్యుల బృందం పరిశీలించింది. ఆగస్టు నుంచి 60రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన అభ్యసనాభివృద్ధి కార్యక్రమం తీరు తెన్నులు గురించి అడిగి తెలుసుకున్నారు. సిద్ధాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాయడం, చదవడం, గణితంలో చతుర్వేది ప్రక్రియలపై టెస్ట్ నిర్వహించి, వారి అభ్యసన సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో బాలికల అభ్యసన సామర్థ్యాన్ని మరింతగా మెరుగుపర్చాలన్నారు. అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్న ఎంఈఓ ను, తల్లులకు విద్యా బుద్దులు నేర్పిస్తున్న విద్యార్థులను అభినందించారు. కలెక్టర్ టెస్ట్ త్రిస్టార్స్ గురించి మండల విద్యాధికారి దండు అంజయ్యను అడిగి తెలుసుకున్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు దండు అంజయ్య తీసుకుంటున్న చర్యలో భాగంగా సదాశివపేట, పుల్కల్,ఝరాసంఘం,కోహిర్ మండలాల్లో 650మంది బాలకార్మికులను బడిలో చేర్పించడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు బసప్ప, సీఆర్పీలు నాగరత్నం, నగేష్ ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమాల గురించి ఎంఈఓ ను అడిగితెలుసుకుంటున్న రాష్ట్ర బృందం

ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ సేవాశిబిరం



పాఠశాల ఆవరణలో పరిసరాలు శుభ్రం చేస్తున్న దృశ్యం

హత్నూర(సంగారెడ్డి):

జాతీయసేవాపథకం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ప్రగతిజూనియర్, డిగ్రీ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు శనివారం నాగారం గ్రామంలో సేవాశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ గ్రామీణ వికాసం పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిత్వ వికాసం మొదలైన అంశాలపై దృష్టి సాధిస్తూ నాగారంతోపాటు, షేర్‌ఖాన్‌పల్లి, అక్వంచగూడ, రొయ్యపల్లి, కొడిపాక, ఎల్లాపూర్ గ్రామాల్లో ప్రజలను చైతన్యం వైపు అడుగులు వేయించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఎన్నో గ్రామాలు ఉండగా దూరంగా ఉన్న మా గ్రామానికే వరుసగా రెండోసారి ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని ఎంపీటీసీ ఆగమయ్య ముదిరాజ్ అన్నారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి వారికి పని కేటాయిస్తూ వారిలో అంకితభావం, శ్రమపట్ల విలువ, గ్రామాల పట్ల మమకారం కలిగేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ప్రోగ్రాం అధికారి డి.రత్నాజీ తెలిపారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు రావడం సంతోషకరమని పాఠశాల హెచ్ఎం రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన ప్రోగ్రాం అధికారులు వెంకటరామరెడ్డి, చెన్నయ్య, మూర్తి, శారద, పార్వతి, సర్పంచ్ యాదమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు 250మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: మిషన్ భగీరథ



రవికుమార్
ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్

సంగారెడ్డిరూరల్:

ప్రశ్న: మండలంలో మిషన్ భగీరథ పనులు ఎలా జరుగుతున్నాయి?

జవాబు: సంగారెడ్డి పూర్వ మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో మిషన్ భగీరథ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి

ప్రశ్న:ఎన్ని ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నారు?

జవాబు:50 ఓవర్‌హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేయాల్సి ఉండగా 36 ట్యాంకుల నిర్మాణం పూర్తయ్యింది.మిగతా ట్యాంకులు నిర్మాణ దశలో ఉన్నాయి

ప్రశ్న:పైపులైన్ పనులు ప్రారంభమయ్యాయా?

జవాబు:మండలంలోని ఫసల్‌వాది తాండాల్లో పైపులైన్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి.మిగతా చోట కూడా త్వరలో పనులు ప్రారంభమయ్యే అవకాశం వుంది.

ప్రశ్న:ట్యాంకుల నిర్మాణం పనులు ఎప్పటివరకు పూర్తి అవుతాయి?

జవాబు:ట్యాంకుల నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు మార్చి ఆఖరు వరకు సమయం ఉంది.త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న:మండలంలోని గ్రామాల్లో ఎక్కడైన నీటి సమస్య ఉందా?

జవాబు:దాదాపు అన్ని గ్రామాల్లో నీటి సరఫరా సజావుగా కొనసాగుతుంది.ఎక్కడైనా బోర్లు చెడిపోయి సమస్య ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తున్నాం.

'భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..'



కె. శ్రీనివాస చారి

తెలుగు పండిట్,
సూర్యాపేట.



6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి.
(మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్ఠా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం
సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్టా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమన్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం
నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషింతుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!
పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రోచ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!
భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వాధీనమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. **ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!**
ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!
భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. **ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!**
ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహాజన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!
భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**
రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'. రాయల ఆస్థానంలో ఉండి కూడా 'రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**
అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(మూలం: భర్తృహరి – సంస్కృతం)
ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం'ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**
రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం
కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందినవారు. ఈయన 'భక్త రామదాసు'గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**
రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం
కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహా, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. 'ధర్మపురి రామాయణం' అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.

5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**
రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన 'కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోద్యానం' అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. 'అవధాని శశాంక, ఆశుకవితా కేసరి' అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**
రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన 'శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం' అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. 'శతక మధురిమ' పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు
(మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1.
భండన	భీముఁడా	ర్తజన	బాంధవుఁ
U I I	U I U	I I I	U I I

డుజ్జ్వల	బాణతూ	ణకో
U I I	U I U	I U

పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2.
ఊరూరం	జనులె	ల్ల భిక్ష	మిడరో
U U U	I I U	I U I	I I U

యుండంగ	హల్గల్గ	వో
U U I	U U I	U

పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
   a) 1999 b) 1995
   c) 1991 d) 1987
   e) 1982
2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
   a) New Delhi, India
   b) Beijing, China
   c) Manila, Philippines
   d) Tokyo, Japan
   e) None of the above
3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
   a) New Delhi
   b) Chennai c) Hyderabad
   d) Mumbai
   e) Bengaluru
4. The Managing Director (MD) of HDFC Bank is:
   a) Rajnish Kumar
   b) Uday Kotak
   c) Shikha Sharma
   d) Chanda Kochha
   e) Aditya Puri
5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
   a) Central Govt.
   b) Company law Board
   c) High Court
   d) Supreme Court
   e) No appeal can be made
6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
   a) NABARD
   b) SEBI c) RBI
   d) Finance Ministry
   e) Government of India
7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
   a) Securitization
   b) Factoring c) Forfaiting
   d) Bancassurance
   e) None of the above
8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
   a) Limited Liability Partnership
   b) Private Ltd Co.
   c) Proprietorship firm
   d) JHF cannot join as a partner in a firm
   e) Public Limited Company
9. National savings certificate matures at the end of:
   a) 3 years b) 4 years
   c) 5 years d) 6 years
   e) 7 years
10. What is the expanded form of the term ALM used in banking sector?
    a) Asset Liability Maintenance
    b) Asset Liability Management
    c) Asset Liability Manipulation
    d) Asset Liability Maximization
    e) Asset Liability Matching
11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
    a) Mother b) Legal guardian
    c) Father d) Eldest brother
    e) None of the above
12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
    a) CIBIL b) CRISIL
    c) ICRA d) ONICRA
    e) None of the above
13. Bank's Lien is:
    a) General lien b) Particular lien
    c) Contingent lien
    d) Special lien e) c & d
14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
    a) General Insurance Business (Nationalizations) Act, 1972
    b) Insurance Act, 1938
    c) Insurance Amendment Act, 2002
    d) IRDA Act, 1999
    e) None of the above
15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
    a) ICICI Bank
    b) Vijaya bank
    c) Central bank
    d) Canara bank
    e) Dena Bank
16. What does the letter 'S' denotes in the term IFSC?
    a) Subscriber b) State
    c) System d) Source
    e) Systematic
17. Within how many days the CPIO has to provide information under RTI Act?
    a) 15 days b) 20 days
    c) 30 days d) 45 days
    e) 60 days
18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
    a) 1956 b) 1968
    c) 1949 d) 1962
    e) 1971
19. What is the full form of 'MAT'?
    a) Maximum Alternate Tax
    b) Minimum Alternate Tax
    c) Maximum Alternate Time
    d) Minimum Alternate Time
    e) Minimum Applicable Tax
20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
21. Who among the following regulates the Indian Corporate Debt Market?
    a) RBI b) NABARD
    c) SIDBI d) SEBI
    e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
    a) Bank for International Settlements Committee
    b) Banking Regulation Committee
    c) Financial Stability Board
    d) Global Financial System
    e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
    a) IBA b) NABARD
    c) RBI d) SIDBI
    e) RIDF
25. What is 'fiat money'?
    a) The currency backed by Government Guarantee
    b) The currency backed by tangible assets
    c) The currency backed by gold reserves
    d) The currency backed by budgetary support
    e) None of the above
26. Where is the head office of SMERA?
    a) Chennai b) Gurugram
    c) New Delhi d) Mumbai
    e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
    a) Product Control
    b) Product Enhancement
    c) Product Enrichment
    d) Product Marketing
    e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
    a) It can now be issued as a standalone facility
    b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
    c) CPs can be underwritten by a bank
    d) It can be issued for a minimum period of 7 days
    e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
    a) Fixed Deposit Account
    b) Savings Bank Account
    c) Recurring Account
    d) Demat Account
    e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
    a) Bear Market
    b) Bull Market c) Pig Market
    d) High Market
    e) None of the above
31. Currency swap is an instrument to manage:
    a) Interest Rate Risk
    b) Currency Risk
    c) Cash flows in different currencies
    d) All of the Above
    e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
    a) 5 digits b) 10 digits
    c) 11 digits d) 7 digits
    e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
    a) FIU b) DRI c) SEBI
    d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
    a) 5 years b) 10 years
    c) 15 years d) 20 years
    e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
    a) Canara bank
    b) Punjab National Bank
    c) ICICI Bank-Robotic locker facility
    d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
    a) 1 month b) 3 months
    c) 6 months d) 9 months
    e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
    a) Vidya Lakshmi
    b) Vidya Saraswathi
    c) Graduate Loan
    d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
    a) August 2003 b) August 1991
    c) August 1989 d) August 1999
    e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
    a) Bind the financer to obey the guidelines of the regulator
    b) Keep the financer with adequate capital
    c) Make necessary provisions as applicable
    d) Only a & b
    e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా, చెప్పవా


రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

హిమపాతం – మంచు – Snowfall

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్

సంగారెడ్డిజోన్: తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శివప్రసాద్, సభ్యులు బొమ్మ రాములు, గోపాల్, షఫీ, మిట్టపల్లి వరప్రసాద్, దశరథ్, గుండెరావు, బాలరాజు, సయ్యద్ ఉమర్‌పాష, కిశోర్, కిష్టయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




ఉత్సాహంగా ఫుట్‌బాల్ టోర్నీ

జహీరాబాద్: స్థానిక బాగారెడ్డి స్టేడియం గ్రౌండ్‌లో రెండో రోజైన శనివారం ఫుట్‌బాల్ మ్యాచ్‌లు కొనసాగాయి. డే అండ్ నైట్ రెండో రోజు మ్యాచ్‌ను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, జమీలుద్దీన్, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు అక్బర్ హుసేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి మ్యాచ్‌లో జహీరాబాద్‌కు చెందిన ఎస్.ఎం ఫిషరీస్ జట్టు బీదర్ స్పోర్టింగ్ క్లబ్ జట్టు తలపడ్డాయి. పోటీలో 3–0 తేడాతో జహీరాబాద్ జట్టు గెలుపొందింది.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీకాంత్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీకాంత్‌రావు

సంగారెడ్డిజోన్: రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీకాంత్‌రావు అన్నారు. యూకో బ్యాంకును ఏర్పాటు చేసి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం సంగారెడ్డిలో ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 213 బ్యాంకులు, 201 ఏటీఎంలు, 222 మంది బ్యాంకు మిత్రలు సేవలందిస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది రూ.3,722 కోట్లను రుణాలుగా ఇవ్వడానికి జిల్లా ప్రణాళిక రూపొందించుకున్నామని, అందులో యూకో బ్యాంకు తనవంతు పాత్ర పోషించిందని, మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. బ్యాంకులు అప్పు ఇవ్వడమే కాదు, సామాజిక బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. బ్యాంకు మేనేజర్ ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ.. సంగారెడ్డిలో 1979 సెప్టెంబర్‌లో యూకో బ్యాంకును ప్రారంభించగా ప్రస్తుతం 19 వేల మంది ఖాతాదారులను కలిగి సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఐదు దత్తత గ్రామాల పరిధిలోని రైతులకు, 150 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు అందిస్తున్నామన్నారు. 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో 24 మందికి ముద్ర రుణాలను అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అనురాధ, సిబ్బంది సాయిరాం, శ్రీనివాస్, అనిల్‌కుమార్, సీనియర్ సిటిజన్స్ డా రాజకుమారి, మల్లయ్య, డా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో నిరసన

సంగారెడ్డిజోన్: తొమ్మిదేళ్లు పూర్తవుతున్నా రాజీవ్‌గృహ లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ టీమాస్ ఆధ్వర్యంలో శనివారం వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం జిల్లా చైర్మన్ అనంతయ్య మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో నిరుపేదలకు 800కు పైగా ఇళ్లు కట్టిస్తామని 2009లో డబ్బులు కట్టించుకున్నారని అన్నారు. 246 మంది లబ్ధిదారులు రూ.49 వేలు చెల్లించినా నేటికీ పూర్తి చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణంలో రాజీవ్‌గృహ లబ్ధిదారులకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంక్రాంతి తర్వాత అసంపూర్తిగా తున్న ఇళ్లను లబ్ధిదారులతో కలిసి ఆక్రమించుకుంటామని హెచ్చరించారు. నిరసనలో లక్ష్మయ్య, మల్లయ్య, మహబూబ్, మల్లీశ్వరి, యాదవరెడ్డి, మంజుల, రాములు, రాజ్‌కుమార్ తతరులు పాల్గొన్నారు.

‘గీతం’లో ఫుల్ జోష్

- సీనియర్లకు జూనియర్ల వీడ్కోలు
- సంబరాల్లో మునిగిన విద్యార్థులు


నృత్యాలతో విద్యార్థుల సందడి


విద్యార్థుల ఆనందహేల

పటాన్‌చెరు: గీతంలో ఎంబీఏ పూర్తి చేసుకున్న సీనియర్లకు జూనియర్లు ఘనంగా వీడ్కోలు పలికారు. పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం ప్రాంగణంలో శనివారం పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థుల ఆటపాటలతో సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా ఎంబీఏ పూర్తి చేసుకుని వెళ్తున్న విద్యార్థులు మాట్లాడుతూ.. తాము గీతం హైదరాబాద్ బిజినెస్ స్కూల్‌లో ఎంతో నేర్చుకుని సంతృప్తితో వెళ్తున్నామని చెప్పారు. ఫేర్‌వెల్ పార్టీకి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ ప్రోవైస్ చాన్సలర్ ఎన్.శివప్రసాద్ మాట్లాడుతూ.. ప్రపంచం వేగంగా మారుతోందని, ఆ మార్పుకు అనుగుణంగా రాణించాలని ఆకాంక్షించారు. అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.

విధులకు హాజరు కాని టీచర్లపై చర్యలు తీసుకోండి

డీఈఓ విజయకుమారికి వినతి


డీఈఓ విజయకుమారికి వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

సంగారెడ్డిజోన్: జిల్లాలోని కొన్ని మండలాల్లోని ఉపాధ్యాయులు పాఠశాలలకు సక్రమంగా హాజరు కావడం లేదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శనివారం డీఈఓ విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్‌తో పాటు మరి కొన్ని మండలాల్లో గతంలో ఎమ్మార్పీలుగా పని చేసిన ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి పాఠశాల విధులకు హాజరు కాకుండా ఎమ్మార్సీ కార్యాలయంలో పని చేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఎంఈఓల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదన్నారు. పాఠశాలలకు హాజరు కాని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంగమేశ్వర్, శ్రీకాంత్, విజయ్, ప్రియాంక, సింధు తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి..


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ విజయకుమారి

కొండాపూర్(సంగారెడ్డి): తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను శనివారం జిల్లా విద్యాధికారి విజయకుమారి ఆర్వీఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు జిల్లా విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దాపురం దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి చవాన్సు భాన్‌సింగ్, ఉపాధ్యక్షుడు తుకారాం, కార్యదర్శి ప్రకాష్, రాజు, మల్లేశం, టీఆర్‌టీఎఫ్ జిల్లా కార్యదర్శి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా విధానంలో సమూల మార్పులు


పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న భానుప్రసాద్

న్యాల్‌కల్(జహీరాబాద్): విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం అనేక మార్పులను తీసుకువస్తోందని విద్యా శాఖ రాష్ట్ర పరిశీలకుడు, పాఠ్యపుస్తక రచయిత భానుప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని హద్నూర్ జెడ్పీహెచ్ఎస్, న్యాల్‌కల్ కేజీబీవీలను శనివారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించి విద్యా విధానం, ఉపాధ్యాయుల సమస్యలు, పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు రాయడం, చదవడం, లెక్కలు చేయడం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీసీఈ విధానం ఎలా ఉంది? ఇటీవల ప్రవేశ పెట్టిన త్రీఆర్ కార్యక్రమం ఫలితాలు ఎలా ఉన్నాయి? అని ఆరా తీశారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన త్రీఆర్ విధానం సత్ఫలితాలు ఇచ్చిందని భాను ప్రసాద్ తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. బోధన ఎలా కొనసాగుతోంది? పదిలో మంచి ఫలితాలు సాధించేందుకు ఏం చేస్తున్నారు? అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ మారుతిరాథోడ్, కేజీబీవీ ప్రత్యేక ఇన్‌చార్జి అధికారి సంగీత, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, మాధవి, రత్నవేణి, సునీత, వీరమణి, సౌజన్య, నాగమణి, సునిత, జయశీల, శారదా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



పల్లెల్లో నిఘా నేత్రం

గ్రామాల్లో నిఘా పెంచేందుకు అవసరమున్న చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. నేరాల నియంత్రణకు పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సంఘటనలను తెలుసుకుంటున్నారు. వ్యాపార సంస్థలకు భద్రత కూడా ఉంటుంది. ప్రధాన చౌరస్తాలు, అవసరమున్న చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు ప్రజాప్రతినిధులకు, వ్యాపారస్తులకు సూచిస్తున్నారు.



- పలు చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటు
- మరికొన్ని ప్రాంతాలను గుర్తించిన పోలీసులు
- నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

ఝరాసంగం(జహీరాబాద్):

మండల కేంద్రమైన ఝరాసంగంలోని ప్రధాన చౌరస్తా, స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణ, మండల పరిధిలోని కప్పాడ్ గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పోలీసుస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పీఎస్‌లోని టీవీకి అనుసంధానం చేశారు. ఎప్పటికప్పుడు దృశ్యాలను పరిశీలిస్తున్నారు. ఆయా బ్యాంకులు, కేతకీ సంగమేశ్వర ఆలయం, మోడల్ స్కూల్ తదితర ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

మండలంలో గుర్తించిన ప్రదేశాలు

మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మాచ్నూర్, కుప్పానగర్, తుమ్మన్‌పల్లి, వనంపల్లి, బర్దీపూర్, జీర్లపల్లి, నర్సాపూర్ గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు గుర్తించారు. భద్రతలో భాగంగా పోలీసులు ఆయా గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని ప్రజాప్రతినిధులకు సూచిస్తున్నారు.



కప్పాడ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

ప్రయోజనాలు

గ్రామాల్లో జరుగుతున్న సంఘటనలను ఎవ్వరూ ప్రత్యక్షంగా చూడలేరు. ఇళ్లల్లో దొంగతనాలు, ఇతర సంఘటనలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడదం ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి సమయాల్లో సీసీ కెమెరాలు ఉంటే నిందితులను పట్టుకునేందుకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామాల్లో జరిగే చిన్నచిన్న గొడవలు, రోడ్డు ప్రమాదాలు సీసీ కెమెరాల ద్వారా రికార్డు అవుతుంటాయి. వీటి ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తే నేరాలను అదుపు చేయడానికి వీలుంటుంది. సీసీ కెమెరాలున్న చోట ఎలాంటి సంఘటనలు జరిగినా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంది. దొంగతనాలు, ఇతర సంఘటనలు జరిగినా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి.



జహీరాబాద్ టౌన్: పట్టణంలోని సెంట్ ఫ్రాన్సెస్ హైస్కూల్ పక్కన చెత్త డంప్ చేయడంతో విద్యార్థులు దర్గంధం భరించలేకపోతున్నారు. మున్సిపల్ సిబ్బంది సేకరించిన చెత్తను కూరగాయల మార్కెట్ ఆవరణలో పాఠశాల గోడ పక్కన డంప్ చేస్తున్నారు. చెత్తలో పందులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

న్యూస్ బాక్స్

ఫంక్షన్ హాల్‌కు రూ.10 లక్షలు మంజూరు

జహీరాబాద్ టౌన్: ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్ లింగాయత్ సమాజ్ ఫంక్షన్ హాల్‌కు రూ.10 లక్షలు మంజూరు చేశారు. జహీరాబాద్ పట్టణంలో లింగాయత్ సమాజ్ ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నారు. ఎమ్మెల్సీ తన నిధుల నుంచి పది లక్షలను మంజూరు చేశారు. లింగాయత్ సమాజ్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ షెట్కార్, ప్రధాన కార్యదర్శి ఆర్.సుభాష్, ఉపాధ్యక్షుడు మజ్జిగ కిరణ్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప, నాయకులు మడివళప్ప, బండప్ప, బస్వరాజ్, సునీల్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వైజ్యనాథ్ తదితరులు శనివారం ఫరిదొద్దీన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

సేవలతో గుర్తింపు

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రభుత్వ ఉద్యోగి చేసిన సేవలతో గుర్తింపు లభిస్తుందని టీఆర్ఎస్ మైనార్టీ మండల నాయకుడు షేక్‌షఫీయొద్దీన్ అన్నారు. మండల పరిధిలోని మిర్జాపూర్(బి) జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఉపాధ్యాయుడు కృష్ణ ఉద్యోగ విరమణ పొందని సందర్భంగా పాఠశాలలో శనివారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. కృష్ణను నాయకులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ జాహెదాబీ, ఎంపీటీసీ సభ్యులు సామెల్, హెచ్ఎంలు కృష్ణ, విజయకుమారి, సోమశేఖర్, శివరాజ్ పాల్గొన్నారు.

'టీఆర్ఎస్‌ను విమర్శించడం సరికాదు'

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): ఉద్యోగాల పేరిట టీఆర్ఎస్ పార్టీని విమర్శించడం సరికాదని టీఆర్ఎస్వీ మండల అధక్షుడు బత్తిని పాండు పేర్కొన్నారు. శనివారం బర్దీపూర్ గ్రామంలో టీఆర్ఎస్వీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బత్తిని పాండు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో తెలంగాణలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల్లో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. టీఆర్ఎస్వీ మండల నాయకులు శ్రీనివాస్, ప్రశాంత్, రమేష్‌పాటిల్, జ్యోతిర్లింగం, హరిష్, నవీన్, వెంకట్‌రావు, పూరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బత్తిని పాండు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

సమావేశానికి స్పందన కరువు

కోహీర్(జహీరాబాద్): అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన సమావేశానికి స్పందన కరువైంది. సభ్యులెవరూ హాజరుకాకపోవడంతో శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సిన సమావేశం వాయిదా వేసి అధికారులు వెళ్లిపోయారు. అసంక్రమిత వ్యాధుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించడానికి ఆరోగ్య శాఖ కసరత్తు చేస్తోంది. అంగన్‌వాడీ టీచర్లకు, ఆశవర్కర్లకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. సర్వేను విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని భావించిన మండల వైద్యాధికారి శ్రీధర్ ఎంపీపీ, జెడ్పీటీసీ, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు సమాచారం ఇచ్చారు. ఎంపీపీ జంపాల అనిత, తహసీల్దార్ ప్రవీన్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల మినహా మిగతా సభ్యులెవరూ సమావేశానికి హాజరుకాలేదు. దీంతో మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎదురు చూసిన డాక్టర్ శ్రీధర్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

నెరవేరనున్న అంబులెన్స్ ఆకాంక్ష

కోహీర్(జహీరాబాద్): ఎట్టకేలకు కోహీర్ మండల ప్రజల అంబులెన్స్ ఆంకాక్ష నెరవేరబోతోంది. జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ ఆదివారం మధ్యాహ్నం కోహీర్ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో నిర్వహించే కార్యక్రమంలో అంబులెన్స్ సేవలను ప్రారంభించనున్నారు. రెండేళ్ల క్రితం ఎంపీపీ సమావేశానికి హాజరైన ఎంపీ బీబీ పాటిల్ సభ్యుల కోర్కె మేరకు అంబులెన్స్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంబులెన్స్ కొనుగోలు కోసం రూ.14 లక్షలు మంజూరు చేశారు. రేటు పెరగడంతో మరో రూ.2.5 లక్షలు అదనంగా మంజూరు చేయాల్సి వచ్చింది. ఈ ప్రక్రియలో అంబులెన్స్ కొనుగోలులో జాప్యం జరిగింది. ఎట్టకేలకు రూ.16.5 లక్షల ఎంపీ నిధులతో అంబులెన్స్‌ను కొనుగోలు చేశారు. అంబులెన్స్ కొనుగోలుతో మండల ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్, టీఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి మాణిక్‌రావు, ఎంపీపీ జంపాల తదితరులు పాల్గొననున్నారు.



ప్రారంభోత్సవానికి సిద్ధమైన అంబులెన్స్

లోకల్ వాయిస్

రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి



జహీరాబాద్ టౌన్: జహీరాబాద్–బీదర్ ఆర్అండ్‌బీ రహదారి నుంచి దిడ్గి గ్రామం వరకు గత బీటీ రోడ్డు దెబ్బతింది. గత సంవత్సరం రోడ్డుకు మరమ్మతులు చేపట్టినా... నాసిరకం పనుల కారణంగా వెంటనే దెబ్బతిని గుంతలు పడింది. రహదారిపై గుంతల కారణంగా రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

– సోమప్ప, దిడ్గి

వెండితెర



హలో: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ: మహేశ్వరీ
(11.30, 2.30, 6.30; 9.30)
టైగర్ జిందాబాద్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
ఇది నీ నా మన ప్రేమకథ:
అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

టీఆర్‌ఎస్వీలో చేరిక



జహీరాబాద్ టౌన్: పలు విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్ సమక్షంలో శనివారం టీఆర్‌ఎస్వీలో చేరారు. పీడీఎస్‌యూ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి శ్యాంసన్, నాయకులు బెంజిమన్, శివ, ప్రవీణ్, సుధాకార్, విష్ణు, దిలీప్, ఆనంద్ తదితరులు టీఆర్ఎస్వీ విద్యార్థి విభాగంలో చేరారు. వారికి ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్ కండువా వేసి ఆహ్వానించారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ చేపడుతున్న కార్యక్రమాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నియోజకవర్గం నాయకుడు రాకేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, పరశురాం, నవీన్‌తేజ, నవీ, ఫయాజ్, మారుతి, దత్తారెడ్డి, అఖిల్, నవీన్, రాజు, సుధీర్ కుమార్, రాజేందర్‌రెడ్డి, సర్పంచి శ్రీను పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండల కేంద్రంలో శనివారం జరిగిన రెండు అంత్యక్రియలో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్, జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.లక్ష్మారెడ్డి పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. ఝరాసంగానికి చెందిన టీఆర్ఎస్ మండల కార్మిక విభాగ మండల అధ్యక్షుడు రాజేందర్‌సింగ్ తండ్రి ప్రభుసింగ్ (రిటైర్ట్ ప్రభుత్వ ఉద్యోగి), లింగాయత్ సమాజ్ ఝరాసంగం గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ పాటిల్ తండ్రి సిద్దన్న పాటిల్ (రిటైర్ట్ వీఆర్వో) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ మండల నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్నపాటిల్, మాజీ ఎంపీపీ హన్మంత్‌రావుపాటిల్, మాజీ ఉపాధ్యక్షుడు బి.సంగమేశ్వర్, సొసైటీ చైర్మన్ ఎం.సంగారెడ్డి, సర్పంచులు రుద్రప్పాపాటిల్, సంగమేశ్వర్, బోజిరెడ్డి, హన్మంత్‌రెడ్డి, కేతకీ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బస్వరాజ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశం, నర్సింహులు, నాయకులు ఎజాస్‌బాబా, వెంకట్‌రెడ్డి, లియకతఅలి, నర్సింహాగౌడ్, పాండు, రాచయ్యస్వామి, సంగమేశ్వర్, సంజీవ్, సామేల్, ఫయ్యాజ్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టుమీద చెట్టు





కోహీర్(జహీరాబాద్): కోహీర్ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో గల మామిడి చెట్టుపై మర్రి చెట్టు మొలకెత్తింది. మర్రి మొలకను తొలగించకపోవడంతో మామిడి చెట్టు సారాన్ని గ్రహించి పెద్దదైంది. మర్రి మొలక కాస్త చెట్టుగా మారింది. మర్రివేర్లు చెట్టు పైనుంచి కిందికి దిగి భూమిలోకి పాతుకుపోయాయి. మర్రి మొలకెత్తడంతో మామిడి చెట్టు దెబ్బతింది. మరికొంత కాలం వదిలేస్తే మామిడి చెట్టు ఉనికికే ప్రమాదం పొంచి ఉంది.

మూడో రోజూ ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని చాల్కి, ఖలీల్‌పూర్ గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరాలు కొనసాగుతున్నాయి. న్యాల్‌కల్, హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు శనివారం మూడో రోజుకు చేరాయి. మూడో రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఖలీల్‌పూర్‌లో విద్యార్థులు మురుగు కాల్వలను శుభ్రం చేశారు. చాల్కిలో ప్రధాన వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో సర్పంచ్ రాజేష్‌తో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అర్జున్, రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): విద్యాతో పాటు సమాజ సేవలో మహిళలు ముందు ఉండి అన్ని రంగాల్లో రాణించాలని ప్రగతి ఆసుపత్రి వైద్యురాలు విజయలక్ష్మి సూచించారు. ఆచార్య డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఝరాసంగం, సంగం(కె) గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ హరికుమార్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగం మంది మహిళలు ఉన్నారన్నారు. అన్ని విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రత, మూఢ నమ్మకాలు, బూత వైద్యం, మహిళల విద్య తదితరాలపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు వెంకట్‌రెడ్డి, నవీన్, అధ్యాపకులు సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకొనేందుకు ఇంటింటి సర్వే

జహీరాబాద్ టౌన్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొనేందుకు తెలంగాణ సామాజి ప్రజా సంఘాల (టీమాస్) ఇంటింటి కెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. టీమాస్ నాయకులు రాంచందర్, రాములు, నగేష్, ప్రశాంత్, బక్కప్ప, రాజు, సాయి, మల్లేశం, జగన్, శివ తదితరులు మండలంలోని దిడ్గి గ్రామంలో శనివారం పర్యటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వాడల్లో ఇంటింటికెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో ఒక్కరికీ మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయలేదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో టీమాస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు.

శ్రీశైలం మహాక్షేత్రానికి నేడు పాదయాత్ర

ఝరాసంగం(జహీరాబాద్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాలో వెలసిన జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామిని దర్శించుకోవడానికి ఈ నెల 7వ తేదీ ఉదయం 11 గంటలకు ఝరాసంగం నుంచి శ్రీశైలం మహాక్షేత్రానికి 17వ పాదయాత్రగా తరలి వెళ్తున్నట్లు నిర్వాహకులు ఆగమయ్యపటేల్, సంజీవ్‌సింగ్ ఠాకూర్, ఉమేష్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి తెలిపారు. కేతకీ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం బయలుదేరుతున్నట్లు తెలిపారు. 50 మంది వరకు పాదయాత్రలో పాల్గొన నున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర 10 రోజులు సుమారు 320 కి.మీ మేర సాగుతుందన్నారు. పాదయాత్ర వెళ్లే భక్తులు ఫోన్ 99084 45101, 98661 23906, 99893 06031లో సంప్రదించాలని కోరారు.

మృతుల కుటుంబాలకు చెక్కుల అందజేత

జహీరాబాద్: జహీరాబాద్‌లోని మహీంద్ర అండ్ మహీంద్ర కర్మాగారంలో కార్మికులుగా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇరు కార్మిక కుటుంబాలకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు చెక్కులను అందజేశారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జొరంగనగర్ గ్రామానికి చెందిన కార్మికుడు కె.గుండప్ప కుటుంబానికి రూ.8.51 లక్షలు, జహీరాబాద్‌కు చెందిన ఎస్.ప్రశాంత్ కుటుంబానికి రూ.8.53 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. అనంతరం మహీంద్ర కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జహీరాబాద్‌లో నిర్మించ తలపెట్టిన హరీశ్ మహీంద్ర కాలనీ వెంచర్ ఫైనల్ లే అవుట్ మ్యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, మహీంద్ర కార్మిక సంఘం అధ్యక్షుడు మదన్‌మోహన్‌రావు, కార్యదర్శి వీరస్వామి, కమిటీ సభ్యులు అంజిరెడ్డి, సాలమన్, నర్సింహులు గౌడ్, కనకాంబరం, ఫారూక్, సత్యయ్యగౌడ్, కె.సంగారెడ్డి, బసప్ప, సంపత్‌కుమార్, మైనొద్దీన్, అంజయ్య, బస్వరాజ్ పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ జోషప్ స్టాలిన్, షేక్ ఫరీద్, ఇజ్రాయిల్ బాబీ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన అగ్రవాల్ సేవా దళ్, బద్రివిశాల్ పన్నాలాల్ పిత్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్సీ ఫరిదొద్దీన్, టీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి మాణిక్‌రావు శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. నాంపల్లి కేర్ ఆసుపత్రి, వెస్ట్ మారేడుపల్లిలోని ఎలీసీఎస్ దండు ఇన్‌స్టిట్యూట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని పనీయ డెంటల్ ఆసుపత్రి, మోతీనగర్ బోరబండలోని జైస్వాల్ ఆసుపత్రి వైద్యులు చికిత్స చేస్తారన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు.

ఇంటర్వ్యూ



ప్రవీణ
అంశం: పంటలు
మండల వ్యవసాయాధికారి, జహీరాబాద్

జహీరాబాద్:

ప్రశ్న: జహీరాబాద్ మండలంలో ఏయే పంటలు సాగులో ఉన్నాయి?

జవాబు: శనగ, మొక్కజొన్న, కంది, జొన్న, పత్తి సాగు చేశారు.

ప్రశ్న: ఆయా పంటల పరిస్థితి ఎలా ఉంది?

జవాబు: శనగ, కంది, మొక్కజొన్న పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రస్తుతం పంటలు కోత దశకు వచ్చాయి. వాతావరణం అనుకూలించినందున దిగుబడులు అధికంగా వస్తాయి.

ప్రశ్న: ఏయే పంటలు ఎంత మేర సాగులో ఉన్నాయి?

జవాబు: కంది 3,742 ఎకరాలు, శనగ 9,500 ఎకరాలు, పత్తి 514 ఎకరాలు, మొక్కజొన్న 300 ఎకరాలు, జొన్న 200 ఎకరాల్లో సాగులో ఉంది.

ప్రశ్న: పత్తి పంటకు గులాబీ పురుగు అధికంగా ఆశించినందున దిగుబడులు ఎలా ఉన్నాయి?

జవాబు: పత్తి పంటకు గులాబీ పురుగు ఆశించడంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపింది. ఎకరాకు 4 నుంచి 5 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తోంది.

ప్రశ్న: గులాబీ పురుగు నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలి?

జవాబు: ప్రస్తుతం గులాబీ పురుగు నివారణకు చర్యలు చేపట్టినా ఫలితం ఉండదు. గులాబీ పురుగు ఆశించకముందే వాటి నివారణకు చర్యలు చేపట్టి ఉంటే ప్రయోజనం ఉండేది.

ప్రశ్న: గులాబీ పురుగును పూర్తిగా నివారించొచ్చా?

జవాబు: వచ్చే సంవత్సరం ఈ పురుగు ఉధృతిని తగ్గించేందుకు పత్తి మొక్కలను పూర్తిగా తొలగించి వాటిని కుప్పగా వేసి కాల్చాలి. దీంతో అందులోని పురుగు నశిస్తుంది. లేనట్లయితే వచ్చే సంవత్సరం దీని ప్రభావం పెరిగే అవకాశం ఉంటుంది.

ప్రశ్న: గులాబీ పురుగును ఎలా గుర్తించాలి?

జవాబు: పత్తి పంటను సాగు చేసినప్పుడు పొలంలో లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. అందులో రెక్కల పురుగులు పడితే వాటి ఆధారంగా గుర్తించొచ్చు. ఇది పంటపై దాడి చేయకముందే మందులు స్ప్రే చేయడం ద్వారా అరికట్టొచ్చు.

ప్రశ్న: మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ పరికరాలు పంపిణీ చేస్తారా? మండలంలోని

జవాబు: ప్రస్తుతం టార్పాలిన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అన్ని రకాల పరికరాలు అందజేస్తాం.





జోగిపేట(అందోల్): అందోలు మండలం కన్‌సాన్‌పల్లిలోని బస్‌షెల్టర్ వద్ద పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. ప్రయాణికులు కనీసం నిలబడటానికి కూడా వీలు లేకుండా ఉంది. అధికారులు చర్యలు తీసుకొని పిచ్చి మొక్కలను తొలగించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

అసౌకర్యాలు

- మినీల్యాబ్‌లో బల్లలు, బీరువాలు కరువు
- సొంత భవనాలు లేక ల్యాబ్‌ల ఏర్పాటుకు నోచుకోని క్లస్టర్లు
- భూసార పరీక్షలు రైతులకు అందడంలో గగనం
- వసతులు కల్పిస్తే రైతులకు ప్రయోజనాలు

వ్యవసాయంలో భూసార పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయి. భూమిలో ఉన్న పోషకాలను గుర్తించి అందుకు అనుగుణంగా ఎరువులను వినియోగించి సాగు చేస్తే మేలు చేకూరుతుంది. నేల స్వభావాన్ని గుర్తించి పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులు పొందడమే కాకుండా అనవసర పెట్టుబడులు నిరోధించుకునే వీలుంది. అందుకే భూసార పరీక్ష కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మండల కేంద్రాల్లో మినీల్యాబ్‌లను ఏర్పాటు చేశాయి. మినీ ల్యాబ్‌లలో మాత్రం సమస్యలు వేధిస్తున్నాయి.

రాయికోడ్(అందోల్):

గత ఏడాది రాయికోడ్‌లోని వ్యవసాయ కార్యాలయంలో మినీ మట్టి పరీక్షల ల్యాబ్ ఏర్పాటు చేశారు. రైతుల నుంచి సేకరించిన మట్టి నమూనాలకు ఈ ల్యాబ్‌లో ఏఈఓలు పరీక్షలు చేస్తున్నారు. మినీ భూసార పరీక్ష కేంద్రంలో సరైన వసతులు లేవు. బీరువాలు, బల్లలు అవసరం మేరకు సరఫరా చేయలేదు. పరీక్షల కిట్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నా... వాటిని భద్రపర్చడం ఇబ్బందిగా మారిందని అధికారులు చెబుతున్నారు. రసాయనాలు, మట్టి నమూనాలు పెట్టడానికి పెద్ద బల్ల అవసరమున్నా... చిన్న టేబుల్ ఏర్పాటు చేసి అసౌకర్యాల మధ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షలు నిర్వహించేందుకు అవసరమయ్యే పలు రకాల రసాయనాలను తప్పనిసరిగా చల్లని ప్రదేశంలో భద్రపర్చాల్సి ఉన్నా... అలాంటి ఏర్పాట్లు చేసేందుకు వీలులేకుండా పోతోంది. అసౌకర్యాల మధ్య మట్టి నమూనాలను పరీక్షించడం, రైతులకు ఫలితాలు అందజేయడం గగనంగా మారుతోంది.

పూర్తికాని పరీక్షలు..

భూమిలో నత్రజని, భాస్వరం, పోటాష్, సూక్ష్మ పోషకాల పరిస్థితిని గుర్తించడానికి రసాయనాలు వినియోగించడం తప్పనిసరి. మండలంలోని 7 క్లస్టర్లలో 800 మట్టి నమూనాలను పరీక్షించాల్సి ఉంది. అసౌకర్యాల కారణంగా గత మూడు నెలలుగా ఏఈఓలు 600 నమూనాలనే పరీక్షించారు. ల్యాబ్‌లో సహాయకుడు లేకపోవడంతో ఏఈఓలే అన్ని పనులు చేసుకోవాల్సి వస్తోంది. సంబంధిత ఉన్నతాధికారులు దూరదృష్టితో సౌకర్యాలు కల్పించకపోతే మినీ ల్యాబ్‌లు మొక్కుబడిగా మారే అవకాశం ఉంది.



ఇరుకైన గదిలో ఏర్పాటు చేసిన మినీ ల్యాబ్



మట్టి పరీక్షలు చేస్తున్న ఏఈఓలు

రాయికోడ్‌లోనే క్లస్టర్ల ల్యాబ్‌లు

మండలంలోని రాయికోడ్, ఇటికేపల్లి, సింగితం, సిరూర్, హస్నాబాద్, హుల్గేర, పీపడ్‌పల్లిని వ్యవసాయ క్లస్టర్లుగా విభజించారు. ప్రతి క్లస్టర్‌లో మినీల్యాబ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. క్లస్టర్‌లో ప్రత్యేక భవనం లేకపోవడం, సౌకర్యాలు సరిగ్గా లేని కారణంగా రాయికోడ్‌లోనే అన్ని క్లస్టర్ల ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాయికోడ్‌లోనూ వ్యవసాయ శాఖకు సొంతంగా భవనం లేక మార్కెట్ యార్డులో కేటాయించిన ఇరుకై న గధుల్లో కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. అధికారుల గదిలోనే మినీ ల్యాబ్‌ను కొనసాగిస్తున్నారు. స్థలాభావంతో ఈఓలు, రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికారులు ఈ అంశాన్ని గుర్తించి వ్యవసాయ శాఖకు సొంత భవనాలు, ల్యాబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

భవనాలు లేక..



మండల కేంద్రంతో పాటు క్లస్టర్ గ్రామాల్లో వ్యవసాయ శాఖకు కార్యాలయాలు లేకపోవడతోనే సమస్యలు తలెత్తుతున్నాయి. కార్యాలయాల నిర్మాణానికి ఉన్నతాధికారులు సుముఖంగా ఉన్నా గ్రామాల్లో ప్రభుత్వ స్థలం కేటాయించాల్సి ఉంది. ల్యాబ్‌లోనూ అసౌకర్యాలతో ఇబ్బందులు ఉన్నాయి. ఇరుకైన స్థలంలోనే పరీక్షలు నిర్వహిస్తున్నారు.

– అభినాష్ వర్మ, ఏఓ రాయికోడ్.

న్యూస్ బాక్స్

శబరిమలై తరలివెళ్లిన అయ్యప్పస్వాములు



ఇరుముడులతో శబరిమలైకి బయలుదేరిన అయ్యప్పస్వాములు

రాయికోడ్(అందోల్) : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు కేరళ రాష్ట్రంలోని శబరిమలైకి శనివారం తరలివెళ్లారు. మండలంలోని శంశొద్దీన్‌పూర్ గ్రామానికి చెందిన గురుస్వామి బి.నర్సింలు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు మనీల్‌స్వామి, శ్రీనుస్వామి, మల్లన్న స్వామి తదితరులు జహీరాబాద్ పట్టణంలోని సాయిబాబా దేవాలయానికి చేరుకుని ఇరుముడులతో హైదరాబాద్ మీదుగా శబరిమలైకి బయలుదేరారు. ఎంపీపీ బి.వెంకట్‌రావ్ పాటిల్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పొగాకు సతీష్‌కుమార్, కృష్ణ ముదిరాజ్, విఠల్, శంకర్ తదితరులు కూడా శబరిమలై వెళ్లారు.

డిప్యూటీ స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



డిప్యూటీ స్పీకర్‌కు స్వీట్ తినిపిస్తున్న శివశేఖర్

జోగిపేట(అందోల్): అందోలు మండల టీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది పి.శివశేఖర్ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. బోకే అందించి స్వీట్లు తినిపించారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డిని కూడా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జోగిపేట డిగ్రీ కళాశాల మాజీ అధ్యక్షుడు దుద్యాల శ్రీనివాస్ ఆయన వెంట ఉన్నారు.

మరుగుదొడ్లపై విచారణ

జోగిపేట(అందోల్): నిర్మించుకున్న మరుగుదొడ్లను వినియోగిస్తున్నారా? లేదా? అని ఎస్‌బీఎం (స్వచ్ఛభారత్ మిషన్) బృందం శనివారం అందోలు మండలంలోని సంగుపేట, కన్‌సాన్‌పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఎస్‌బీఎం కన్సల్టెంట్ డి.స్వామి, కోఆర్డినేటర్ కిరణ్ మరుగుదొడ్లను పరిశీలించారు. వీరి వెంట అందోలు ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఓ అర్చన, కార్యదర్శి అంజుబాయి, ఈజీ ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వరీ, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ ఉన్నారు. సంగుపేటలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. ఇటీవల మంజూరైన 15 మరుగుదొడ్లు మంజూరు కాగా... వాటిని కూడా నిర్మించుకున్నారు. గ్రామంలో అందరూ వినియోగిస్తున్నా... అక్కడక్కడా నీటి సమస్యతో వినియోగించడం లేదని గుర్తించారు. కన్‌సాన్‌పల్లిలో 160 మరుగుదొడ్లకుగాను 135 పూర్తి చేశారు. మరుగుదొడ్లు కట్టుకున్న వారంతా తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు సూచించారు. కనసాన్‌పల్లిలో మిగిలిన వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు.



సంగుపేటలో అడిగి తెలుసుకుంటున్న అధికారులు

లోకల్ వాయిస్

ప్రహరీలు ఏర్పాటు చేయాలి

మునిపల్లి(అందోల్): పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సకర్యంతో పాటు పాఠశాలల చుట్టూ ప్రహరీలు ఏర్పాటు చేయాలి. ప్రహరీలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ఆయా పాఠశాలలో ప్రహరీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు ఇప్పటికై నా స్పందించి పాఠశాలల చుట్టూ ప్రహరీలు ఏర్పాటు చేయాలి.



– బస్వరాజ్, పోల్కంపల్లి



మన అందోల్

సాక్షి సంగారెడ్డి

ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



2కంట్రీస్
వెంకటేశ్వర 70 ఎంఎం
11.15, 2.15, 6.15, 9.15

నిరుపయోగంగా హాస్టల్ భవనం



మునిపల్లి(అందోల్): మోడల్ స్కూల్ హాస్టల్ భవనం నిరుపయోగంగా మారింది. భవనానికి చిన్నపాటి మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. నిర్మాణం చేసి భవనాన్ని వదిలేయడంతో చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్ భవనం పూర్తి చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థులను బడిలో చేర్పించాలి



బుదేరాలో బడీడు పిల్లలను తీసుకెళ్తున్న దృశ్యం

మునిపల్లి(అందోల్): బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఖమ్మంపల్లి యూపీఎస్ హెచ్ఎం ఖమ్రొద్దీన్ తల్లిదండ్రులను కోరారు. శనివారం మండలంలోని బుదేరా చౌరస్తాలో బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ వేలం నిర్వహిస్తారా?

- నోటిఫికేషన్ జారీతో వదంతులు
- ఫారాలు ఇవ్వడంలేదని ఆరోపణ
- వేలం నిలిపివేయాలంటూ అధికారులపై వత్తిడి?
- దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఈ నెల 11



జోగిపేటలోని గాంధీ పార్కు షాపింగ్ కాంప్లెక్స్

జోగిపేట(అందోల్): జోగిపేట నగర పంచాయతీకి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ బహిరంగ వేలం నిర్వహించేందుకు కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి వాటిని రద్దు చేయాలని అధికారులపై వత్తిడి వస్తున్నట్లు స్థానికంగా చర్చనీయాంశమైంది. షాపింగ్ కాంప్లెక్స్‌కు వేలం నిర్వహిస్తారా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 1990–91 సంవత్సరంలో జాతీయ రహదారికి పక్కన గాంధీ పార్కును ఆనుకొని 12 దుకాణాల సముదాయాన్ని అప్పటి పాలకవర్గ హయాంలో నిర్మించింది. అప్పట్లో తక్కువ అద్దెలతో దుకాణాలను అప్పగించారని, ప్రస్తుతం ఆ దుకాణాలను బహిరంగ వేలం నిర్వహిస్తే ప్రతి నెలా రెండు లక్షల రూపాయల అద్దె రూపేనా వచ్చే అవకాశం ఉందని నగర పంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. ఆ తీర్మానం ప్రకారం అధికారులు మూడు రోజుల క్రితం నోటిఫికేషన్ జారీ చేశారు. టెండర్లు నిర్వహించకుండా ఎందుకు అధికారులపై రాజకీయంగా వత్తిడి తెస్తున్నారు? నెలకు రెండు లక్షల రూపాయలఆదాయం వస్తున్న విషయం తెలియక ఇదంతా జరుగుతుందా? అన్న చర్చ కూడా కొనసాగుతోంది. షా పింగ్ కాంప్లెక్స్‌కు సంబం ధించి దరఖాస్తుల ఫారాల కోసం శనివారం పట్టణానికి చెందిన 10 మంది వరకు వెళ్లారు. ఫారాలు ఇవ్వాలని కోరగా కమిషనర్ లేరని, ఇప్పుడు ఇవ్వబోమని, సోమవారం రావాలని వెనక్కి పంపించారని పట్టణానికి చెందిన ఆకుల నాగేష్ విలేకరులకు తెలిపారు. ఫారాలు ఇవ్వకపోతే నోటిఫికేషన్ ఎందుకు వేసారని ప్రశ్నించారు. తనకు ఫారం కావాలని వేరే వ్యక్తిని పంపితే లేవని వెనక్కి పంపారని 15వ వార్డు కౌన్సిలర్ గాజుల నవీన్ తెలిపారు.

టెండర్లు నిర్వహిస్తాం : ఆర్ఓ

నోటిఫికేషన్ విడుదల చేసిన విధంగా.. షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లు నిర్వహిస్తామని నగర పంచాయతీ రెవెన్యూ అధికారి అంజన్‌కుమార్ తెలిపారు. ఈ నెల 11వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నోటిఫికేషన్‌లో చూపిన విధంగా 44 దుకాణాలకు ఓపెన్ టెండర్లు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో గాంధీపార్కు, మాంసం విక్రయదారుల షాపింగ్, కూరగాయల షాపులు ఉన్నాయన్నారు. నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వేలం పాటలో పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. ఫారాలు ఇస్తామన్నారు. సిబ్బంది లేని కారణంగా ఇవ్వలేదన్నారు. టెండర్లు నిర్వహిస్తారా? లేదా? అని తనకు కూడా ఫోన్లు వచ్చినట్లు తెలిపారు.

మంత్రి దృష్టికి సీసీఎల్ కార్మికుల సమస్యలు

జోగిపేట(అందోల్): సీసీఎల్ కార్మికులు తమ సమస్యలను శనివారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జోగిపేట ట్రాన్స్‌కోలో పని చేస్తున్న సీసీఎల్ కార్మికులు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మంత్రి అందుబాటులో లేకపోవడంతో మంత్రి పేషీలో అందజేశారు. అనంతరం సీపీడీసీఎల్ సీఎండీ ప్రభాకర్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించినట్లు సీసీఎల్ కార్మిక సంఘం నాయకులు కృష్ణదేవరాయ తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయమైన కోర్కెలను తీర్చాలని కోరినట్లు తెలిపారు. కార్మికులు యాదయ్య, చిందం శ్రీశైలం, సంగమేశ్వర్, విఠల్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సంతోష్‌కుమార్

ఆంశం: ఉపాధి పనులు

ఈజీఎస్ ఏపీఓ



మునిపల్లి(అందోల్):

సాక్షి: 2018–2019 సంవత్సరానికి సంబంధించిన యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశారా? ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు?

ఏపీఓ: ఐదు కోట్ల రూపాయల యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశాం. ఈ నెల 22వ తేదీలోగా ప్రతిపాదనలు పంపిస్తాం.

సాక్షి: ఎలాంటి పనులకు ప్రధాన్యత ఇస్తున్నారు?

ఏపీఓ: ఈ ఏడాది నీటి వనరుల సంరక్షణ పనులకు అత్యధికంగా చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. వర్షపు నీటిని వృథా పోనివ్వకుండా నిల్వ చేసి వాడుకునేలా, భూగర్భ జలాలు పెంచేందుకు అవసరమైన పనులు ఎక్కువ మొత్తంలో చేపట్టాలనుకుంటున్నాం.

సాక్షి: కొత్త పనులు ఏమైనా మంజూరయ్యాయా?

ఏపీఓ: కాల్వలు, మట్టి రోడ్లు, మేకల షెడ్లు, మొరం పనులు నిర్వహిస్తున్నాం. అన్ని గ్రామాల్లో పనులు చేయిస్తాం.

సాక్షి: మండలంలోని అన్ని గ్రామాల్లో 2018–19లో కూలీలకు ఎన్ని రోజులు పని కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు?

ఏపీఓ: వంద రోజుల పని కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఐదు కోట్ల రూపాయలతో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తాం.

సాక్షి: మండలంలోని అన్ని గ్రామాళ పంచాయతీలవారీగా గ్రామసభల తీర్మానాలు తీసుకున్నారా?

ఏపీఓ: ఇంకా లేదు. త్వరలోనే గ్రామాల్లో కూలీలకు. రైతులకు ఉపయోగపడే పనులను గుర్తిం ఝుచడానికి గ్రామసభలు నిర్వహిస్తాం. గ్రామసభల తీర్మానాలను తీసుకుంటాం. ఈ తీర్మానాల ప్రకారమే 2018–19లో పనులు చేపడతాం. కూలీలు అడిగినవెంటనే జాబ్‌కార్డులు అందజేస్తున్నాం. గ్రామసభల్లో వారు కోరిన పనులను చేయిస్తాం.

గొర్రెలు మంజూరు చేయాలి



వీరన్న

మునిపల్లి(అందోల్): లబ్ధిదారులుగా ఎంపికైన గొల్లకుర్మ యాదవులకు సబ్సిడీపై గొర్రెలను మంజూరు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వీరన్న కోరారు. శనివారం మండలంలోని మగ్దుంపల్లిలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులను ఎంపిక చేసి నెలలు గడుస్తున్నా అధికారులు పూర్తి స్థాయిలో గొర్రెలను మంజూరు చేయడంలేదని ఆరోపించారు. గొర్రెలను మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

మహాసభకు తరలివెళ్లిన పంచాయతీ కార్మికులు



హైదరాబాద్‌కు వెళ్తున్న నగర పంచాయతీ కార్మికులు

జోగిపేట(అందోల్): హైదరాబాద్‌లో నిర్వహించిన పంచాయతీ కార్మికుల మహాసభకు జోగిపేట నగర పంచాయతీకి చెందిన కార్మికులంతా శనివారం తరలివెళ్లారు. జోగిపేట నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాలను జిల్లా గౌరవాధ్యక్షుడు కె.రాజయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలన్నారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి పి.మొగులయ్య, కార్మిక సంఘ నాయకులు సుభాష్, రాములు, దశరథ్, కృష్ణ, లక్ష్మి, మోహన్ పాల్గొన్నారు.

బోరు చుట్టూ బురద



మనూరు(నారాయణఖేడ్): మండలంలోని శెల్గిరాలో హనుమాన్ ఆలయం వద్ద ఉన్న బోరు చుట్టూ బురదమయం అయింది. దీంతో తాగు నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

బాటిల్‌తో బడికి

- లేకపోతే గొంతెండాల్సిందే
- ప్రభుత్వ విద్యార్థుల దుస్థితి
- బడులకు నీటి సదుపాయం కరువు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

కంగ్టి(నారాయణఖేడ్): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల గొంతు ఎండుతోంది. పాఠశాలల్లో నీరు లేక ఇంటి నుంచి తెచ్చుకున్న అర లీటర్ నీటితోనే చిన్నారులు అన్ని అవసరాలు తీర్చుకోవల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాల పక్క నుంచే తాగునీటి పైప్‌లైన్ ఉన్నా విద్యార్థులకు నీరందించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. మధ్యాహ్న భోజనం చేసే ఏజెన్సీల మహిళలు సైతం వంటలు చేసేందుకు నీరు లేక పడారాని పాట్లు పడుతున్నారు. మండలంలోని రాసోల్ ప్రాథమిక పాఠశాల గ్రామం నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. అధికారులు నిర్లక్ష్యంగా విద్యార్థుల అవస్థలు పట్టించుకోకుండా నీటి వసతి లేని చోట పాఠశాల భవనాలు నిర్మించారు. తర్వాత పాఠశాల వద్ద బోర్లు వేసినా ఫలితం లేకుండా పోయింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు పాఠశాల పక్క నుంచి పోతున్నా మెయిన్ పైప్‌లైన్ నుంచి నీరు సరఫరా చేయాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదు. బోర్గి ప్రాథమికోన్నత పాఠశాలలో చేతి పంపు పాడై ఏడాది గడిచినా ఎవరు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీల మహిళలు అందరూ తాగు నీటికి తిప్పలు పడుతున్నారు. జమ్గి(బీ) సాధుతండా, చాప్టా(బీ), చౌకన్‌పల్లి రాంసింగ్‌తండా, దెగుల్‌వాడి దేవ్యాతండా, చింతామణితండా, సుక్కల్‌తీర్థ్ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో సైతం తాగు నీటికి తిప్పలే. మండలంలో ప్రస్తుతం 37 ప్రాథమిక పాఠశాలల్లో 2,160 మంది విద్యార్థులు, 11 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1412 మంది విద్యార్థులు, 2 ఉన్నత పాఠశాలల్లో 1314 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అనేక పాఠశాలల్లో నీటి సదుపాయం లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతనిధులు స్పందించి పాఠశాలలకు తాగు నీటివసతి కల్పించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



రాసోల్ పీఎస్‌లో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు, పక్కన ఇంటి నుంచి తెచ్చుకున్న బాటిళ్లు

ఇంటి నుంచే తెస్తా..



పాఠశాల దూరంలో ఉండడంతో రెండు కిలో మీటర్ల దూరంలో నుంచి విద్యార్థుల కోసం బైక్‌పై నీరు తీసకొని వస్తా. నీటి వసతి కల్పించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం దక్కడం లేదు. దీంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. -మనోహర్, స్కావెంజర్, రాసోల్

నీళ్లు లేక తిప్పలు పడుతున్నాం..



మధ్యాహ్న భోజనం వండడానికి, వంట పాత్రలు శుభ్రం చేసేందుకు నీరు లేక అవస్థలు పడుతున్నాం. గ్రామంలో నుంచి బడిని దూరంగా ఉన్న ఈ గట్టు పైకి తీసుకొచ్చి ఏళ్లు అవుతోంది. అప్పటి నుంచి ఇవే తిప్పలు పడుతున్నాం. అధికారులు స్పందించాలె. -భూమవ్వ, వంటల ఏజెన్సీ మహిళ, రాసోల్

పైఅధికారులకు నివేదించాం..



పాఠశాలల్లో నీటి కొరత ఉన్న విషయాన్ని పైఅధికారులకు నివేదించాం. గతంలో కొన్ని పాఠశాలల్లో బోర్లు తవ్వినా నీరు రాలేదు. రాసోల్‌లో ఇప్పటికి రెండు,మూడు బోర్లు తవ్వినా ఫలితం లేదు. తాగునీటి పైప్‌లైన్ ద్వారా నీరందించాలని కోరాం. -మల్లేషం, ఎంఈఓ, కంగ్టి

న్యూస్ బాక్స్

దాడి చేసిన వారిని శిక్షించాలి

నారాయణఖేడ్: మెదక్ జిల్లా సీఐటీయూ కార్యదర్శిగా పనిచేస్తున్న సంగమేశ్వర్‌ను కులం పేర దూషించి దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు తెంకటి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ..కమలాపూర్ దళితులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వారిలోని ముగ్గురు వ్యక్తులే సంగమేశ్వర్‌ను కులంపేర దూషించి దాడి చేయడం దారుణమన్నారు. పెద్దశంకరంపేట మండలంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నందుకు ఓర్వలేకే ఈ దాడికి పూనుకున్నారన్నారు.

అధికారులపై చర్యకు వినతి

నారాయణఖేడ్: రిటైర్డ్ ఉద్యోగికి కల్యాణలక్ష్మి పథకం చెక్కు ఇచ్చిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి చిరంజీవి, నాయకులు రవి, నర్సింహులు, జలీల్, సాయిలు డిమాండ్ చేశారు. శనివారం నారాయణఖేడ్ ఆర్డీఓకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. పేదలకు అందించాల్సిన పథకాన్ని అధికారులు అనర్హుల పరం చేస్తున్నారని మండిపడ్డారు. మరో వైపు పేదలకు పథకం అందక కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

కల్హేర్(నారాయణఖేడ్): గ్రామజ్యోతి కమిటీ సభ్యులు క్రియశీలకంగా పనిచేయాలని కల్హేర్ ఎంపీడీఓ ఉమాదేవి సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్తులో సిర్గాపూర్ మండలం పోచాపూర్ పంచాయతీ పరిధిలోని గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ దేవయ్య సభ్యులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంత తరలింపు వద్దు

- ఏఎంసీ చైర్మన్ బిడెకన్న హన్మంతు ఆధ్వర్యంలో మంత్రులను కలిసిన వ్యాపారులు
- పోలీసుల లాఠీ చార్జీపై ఫిర్యాదు
- బస్సులను రాజీవ్ చౌక్ నుంచి నడపాలని విజ్ఞప్తి

నారాయణఖేడ్: నారయణఖేడ్‌లో ప్రతీ మంగళవారం జరిగే సంతను రాజీవ్ చౌక్‌లోనే నిర్వహించాలని పట్టణానికి చెందిన కొందరు వ్యాపారులు శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ బిడెకన్నె హన్మంతు, నాయకుడు మోహిద్‌ఖాన్ ఆధ్వర్యంలో మంత్రులు హరీశ్‌రావు, నాయిని నర్సింహ్మారెడ్డి, జోగు రామన్న, ఎంపీ బీ.బీ పాటిల్‌ను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందించారు. సంత మార్పుపై జరిగిన ఆందోళనలో పోలీసులు లాఠీచార్జి చేయడంపై ఫిర్యాదు చేశారు. బస్సులు రాజీవ్‌చౌక్ నుంచి కాకుండా బస్టాండ్ నుంచి నడపడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు రాజీవ్ చౌక్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి హరీశ్‌రావు బస్సులను రాజీవ్‌చౌక్ నుంచి నడిచేందుకు అధికారులను ఆదేశించినట్లు వ్యాపారులు తెలిపారు. సంత రాజీవ్‌చౌక్‌లోనే కొనసాగేలా చూస్తామని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చినట్లు వ్యాపారులు చెప్పారు. మంత్రులను కలిసిన వారిలో పట్టణానికి చెందిన వ్యాపారులు సుదర్శన్‌గౌడ్, ప్రకాశ్ రావు, వివేకానంద్, నరేశ్, రాంచెందర్, మొయిజ్ తదితరులు ఉన్నారు.



మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న వ్యాపారులు

లోకల్ వాయిస్

పారిశుద్ధ్య నిర్వహణను పట్టించుకోవట్లే



మనూరు(నారాయణఖేడ్): మండలంలోని శెల్గిరా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను ఎవరూ పట్టించుకుంట లేరు. దీంతో గ్రామంలో మురుగు నీరు రోడ్లపై పారుతోంది. ఎక్కడ చూసిన పిచ్చి మొక్కలే దర్శనమిస్తున్నాయి. అయినా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి. -అబ్దుల్‌బహిద్,శెల్గిరా

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఖాకీ
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : కేరాఫ్ సూర్య
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
ఖాకీ
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

వలస కూలీని ఆదుకోవాలి

నారాయణఖేడ్: విద్యుత్ షాక్‌తో మరణించిన నాగాపూర్‌కు చెందిన గిరిజన వలస కూలీ ప్రేమ్‌దాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని టీజేఏసీ నారాయణఖేడ్ డివిజన్ ఇన్‌చార్జి సంజీవ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నాగాపూర్‌లో మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి సంజీవ్‌కుమార్ శనివారం ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. మృతుడి కుటుంబానికి పరిహారం అందించడంతోపాటు, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆదివారం తండా నుంచి నారాయణఖేడ్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు.

హనుమాన్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

నారాయణఖేడ్: మండలంలోని కొండాపూర్ హనుమాన్ ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ప్రతీ శనివారం కొండాపూర్‌లోని విశిష్టత గల హనుమాన్ ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి దైవదర్శనం చేసుకుంటారు. ఇటీవల మహిళలు ఎందరు కుమారులు ఉంటే అన్ని శనివారాలు ఉపవాస దీక్షలు ఉండాలని, హనుమాన్ ఆలయంలో టెంకాయ కొట్టాలనే పుకార్లు శికార్లు చేశాయి. దీంతో తల్లులు కొండాపూర్ ఆలయంతో పాటు పట్టణం, గ్రామాల్లోని ఆలయాలకు బారులు దీరారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నారాయణఖేడ్: బంజారా సేవలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ చౌహాన్ తన పుట్టిన రోజు సందర్భంగా శనివారం నారాయణఖేడ్ బాల సదనంలోని విద్యార్థినులకు శనివారం బ్యాగులు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

విద్యార్థుల శ్రమదానం

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని కంగ్టి పంచాయతీ పరిధిలోని ముకుందతండాలో పీఆర్ రోడ్డుపై శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో బాగంగా శ్రమదానం చేశారు. వంతెన వద్ద పడిన గండిని విద్యార్థులు పూడ్చారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఇన్‌చార్జి గీతారాణీ మార్గదర్శనంలో విద్యార్థులు ప్రమాదకరంగా ఉన్న రోడ్డు వద్ద మట్టి వేశారు.



నిర్లక్ష్యం.. ప్రమాదం..

నారాయణఖేడ్: చెరుకు ఓవర్ లోడ్ కారణంగా ఎన్ని సార్లు ప్రమాదాలు జరిగినా లారీల యజమానుల తీరు మాత్రం మారడం లేదు. శనివారం మాగి కర్మగారానికి వెళ్తున్న రెండు చెరుకు లారీలు ఒకదాన్ని మరొకటి ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో రాసుకున్నాయి. ఒక వేళ చెరుకు కూలితే పెను ప్రమాదం జరిగేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహన యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



వరి నాటు వేసే విధానంపై సూచనలిస్తున్న అధికారులు

కల్హేర్(నారాయణఖేడ్): జీవ నియంత్రణ ఎరువులు వాడితే వరి సాగులో మంచి దిగుబడి సాధించవచ్చాని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్, ఏడీఏ కరుణాకర్‌రెడ్డి రైతులకు సూచించారు. శనివారం మండలంలోని మార్డి కొత్త కుంట తండాలో రైతులకు వరి సాగు విధానంపై శిక్షణ ఇచ్చారు. ఆత్మ వరి నాట్లు వేసేందుకు పాటించాల్సిన పద్ధతులపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లడుతూ..సుడోమోనస్‌తో అగ్గితెగులు, ఎండుతెగులు, సుడిదోమ, ఇతర తెగుళ్ల నుంచి పంటను కాపాడుకోవచ్చన్నారు. ఎకరాకు ఒ ప్యాకెట్ సుడోమోనస్ వాడాలన్నారు. రూ. 50 ప్యాకెట్ లబిస్తుందన్నారు. వరి సాగులో రైతన్నలు పాత పద్దతులు అనుసరించాలని సూచించారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడితే భూసారం తగ్గుతుందన్నారు. రైతులు క్రమంగా కాంప్లెక్స్ ఎరువులు తగ్గించాలన్నారు. సేంద్రియ ఎరువులు వాడలని వివరించారు. వ్యవసాయ భూముల్లో జనుము, జిలుగ వేయాలన్నారు. దీంతో నత్రజని శాతం పెరుగుతుందన్నారు. అడవి పందుల బెడదను ఎదుర్కొనేందుకు పోలం, పంట చేల చుట్టూ సుత్లి దారం కట్టి గంధకం పూయాలన్నారు. చుట్టూ గుంతలు తవ్వించాలన్నారు. అవసరమైతే అముదం వేయాలన్నారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దిలీప్‌కుమార్, ఎంపీపీ జమునాబాయి, ఏడీఏ శ్రీనివాస్ ప్రసాద్, ఎఓ రాంప్రసాద్, మాజీ ఎంపీపీ మల్లేశం, సర్పంచ్ సిత్కిబాయి, ఆత్మ డైరెక్టర్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హన్మంత్‌రావు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్టారెడ్డి, నాయకులు రాంసింగ్, ఎన్.జనర్ధన్, వెంకటేశంసేట్, గుర్రపు ఆంజయ్యా, ఉప్పరి ఆంజయ్య, పటోళ్ల సంగారెడ్డి, నర్సింహగౌడ్, దాడె పండరి, బోగ్గుల హన్మండ్లు, గోపాల్‌రెడ్డి, బ్రహ్మం, సంగప్ప, ఎఈఓలు భాస్కర్, సతీష్, సంతోష పాల్గొన్నారు.

రూర్బన్ నిధులతో అభివృద్ధి చేయాలి



ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న బీజేపీ నేత సాయిరాం

నారాయణఖేడ్: రూర్బన్ పథకం కింద ఎంపికై న నారాయణఖేడ్ మండలంలోని ర్యాకల్ గ్రామంలో ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా కలెక్టర్ చొరవ తీసుకోవాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సాయిరాం విజ్ఞప్తి చేశారు. శనివారం ర్యాకల్ గ్రామాన్ని సాయిరాం సందర్శించారు. పలు కాలనీల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ పథకం క్రింద ర్యాకల్‌ను ఎంపిక చేసిందన్నారు. కానీ కేంద్ర పథకాన్ని ప్రభుత్వం రాష్ట్ర పథకంగా ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. తాగునీటి సమస్య నివారణకు రూ.13కోట్లు విడుదలయ్యాయన్నారు. నిధుల గురించి తహసీల్దార్‌ను అడగగా తనకు సమాచారం లేదని అంటున్నట్లు చెప్పారు. కలెక్టర్ స్పందించి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ మండలాధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు రామకృష్ణ, సాయేందర్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నారాయణఖేడ్: 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నారాయణఖేడ్ డివిజన్‌లో సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేనీ శనివారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నేతలు

నారాయణఖేడ్: బస్సుల రాకపోకలను రాజీవ్‌చౌక్ నుంచి తిరిగి కొనసాగించడంపై హర్షం వ్యక్తం చేస్తూ టీఆర్ఎస్ నాయకులు శనివారం రాజీవ్‌చౌక్‌లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిల ఆదేశాలమేరకు రాజీవ్‌చౌక్‌కు హైదరాబాద్ వెళ్లే బస్సులు వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టినట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ నజీబ్, ఎంపీటీసీ సభ్యులు ముజమిల్, మూఢ రామకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ బాసిత్, టీఆర్ఎస్ మండలాధ్యక్షులు ప్రభాకర్ పార్శెట్టి సంగప్ప, జమీర్, చెన్‌బసప్ప, సత్యపాల్‌రెడ్డి, గోపాల్, మున్వర్ ఖురేషి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఆట వస్తువులు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఆటవస్తువులను ప్రభుత్వం సరఫరా చేసింది. ఆటవస్తువులను ప్రాజెక్టు కార్యాలయంలో భద్రపరిచారు. త్వరలో ప్రాజెక్టు సమావేశాన్ని ఏర్పాటు చేసి అంగన్‌వాడీ టీచర్లకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు

ఇంటర్వ్యూ



సబావట్ సంగ్రాం
అంశం : క్రీడలు
పీడీ, మనూరు

మనూరు(నారాయణఖేడ్):

ప్రశ్న: విద్యార్థులకు ఏఏ క్రీడాంశాల్లో శిక్షణ ఇస్తున్నారు?.
జవాబు: కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో వంటి క్రీడాంశాల్లో శిక్షణ ఇస్తున్నాం.
ప్రశ్న: ఎంత సమయంలో క్రీడలు ఆడిస్తున్నారు?
జవాబు: విద్యార్థులకు రోజువారిగా ఒక్కో తరగతి వారిగా సమయం ప్రకారం గంట మేరక్రీడలు ఆడిస్తున్నాం.
ప్రశ్న: ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో విద్యార్థులు రాణించారా?
జవాబు: జిల్లాస్థాయిలో కబడ్డీ, ఖోఖో క్రీడల్లో బాల, బాలికలు ఎంపిక వ్వడం జరిగింది. పలు దఫాలు జిల్లాస్థాయిలో సైతం విజయం సాధించిన సందర్భాలు ఉన్నాయి.
ప్రశ్న: రాష్ట్రస్థాయికి వెళ్లిన సందర్భాలు ఏవైనా ఉన్నాయా?
జవాబు: 2017లో జరిగిన అండర్–17 వాలీబాల్ క్రీడల్లో విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు
ప్రశ్న: క్రీడలపై విద్యార్థుల స్పందన ఎలా ఉంది?
జవాబు: క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనేల చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆయా క్రీడాంశాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నాం.
ప్రశ్న: క్రీడలకు పాఠశాలల్లో వసతులు ఉన్నాయా?
జవాబు: పూర్తిస్థాయిలో మౌలిక వసతులు లేవు, ప్రభుత్వం తరపున క్రీడా సామాగ్రి అందిస్తే వారిని మరింత నైపుణ్యం సాదించే దిశగా తీసుకెళ్లగలమనేనమ్మకం ఉంది.





జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలోని ప్రభుత్వాసుపత్రి వెనక భాగంలో చెత్తను పారబోస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుగుండా వెళ్తుండటంతో దుర్గంధమైన వాసన వెలువడుతుంది.ఈ సమస్యను పరిష్కరించే విధంగా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

కొత్త కాలనీల్లో సమస్యల తిష్ట

- డ్రెయినేజీలకు ప్రణాళికలేవీ?
- అక్రమ వెంచర్ల కారణంగానే సమస్యలు



సాయి కాలనీలో పొంగిన వరద నీరు (ఫైల్)



పటాన్‌చెరు: పంచాయతీల్లో అక్రమ నిర్మాణాలు, వెంచర్ల కారణంగానే కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు సరిగా లేకపోవడంతో రోజుకో సమస్య మొదలవుతుంది. ముఖ్యంగా అమీన్‌పూర్, ఇస్నాపూర్, కిష్టారెడ్డిపేట పంచాయతీల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీలతో కాలనీ సంఘాల మధ్య గొడవలు వస్తున్నాయి. ఈ మూడు గ్రామ పంచాయతీల్లో కూడా పదేండ్లుగా కొత్త కొత్త కాలనీలు ఏర్పడ్డాయి. దీంతో వాటిలో నివస్తున్న కాలనీవాసులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు దశాబ్దాల కిందట నిర్మించిన అపార్టుమెంట్లకు తాగు నీటి సౌకర్యం కల్పించలేదు. కొన్ని అపార్ట్‌మెంట్లకు ఇప్పుడిప్పుడే నీరందుతుంది. అయితే రోడ్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. మట్టి రోడ్లు, ఆ రోడ్లపై పారుతున్న మురుగునీటితో ప్రజలు త్రీవ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అధికారులు, పాలకులు తమ దృష్టి అంతా సంపాదనపైనే ఉండటంతో సామన్య ప్రజల ఇక్కట్లను పట్టించుకోవడం లేదు. మొన్నటి వర్షాకాలంలో కాలనీల్లోని ప్రజలు ఇండ్ల ముందు కాలుమోపే పరిస్థితి లేదు. అమీన్‌పూర్‌లోని దుర్గా హోమ్స్, కొత్తగా ఏర్పాటైన కేజీఆర్ కాలనీతో పాటు రెండు దశాబ్దాల కిందట ఏర్పడిన సాయి, సాయి భగవాన్ కాలనీల్లో ప్రజలు ఇబ్బంది పడ్డారు. తాజాగా బీరంగూడ గుట్ట కిందవైపు డ్రయినేజీ లైను పొంగిపొర్లుతుంది. పటేల్‌గూడలోని బీఎస్ఆర్ కాలనీల్లో కూడా డ్రయినేజీ సమస్యలు నెలకొన్నాయి. ఇటీవలే ఆ కాలనీ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను వివరించారు. అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో చెరువుల మధ్య పంటకాలవల్లో సైతం కాలనీలు ఏర్పడటంతో వర్షాకాలం ఇండ్లలోకి నీరు వచ్చి చేరుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం నిధులు కేటాయించడమే కాకుండా సాంకేతికంగా అనుభవమున్న నిపుణులతో డ్రయినేజీలు నిర్మిచాలని ఇస్నాపూర్, కిష్టారెడ్డిపేట, అమీన్‌పూర్ పంచాయతీల పరిధిలోని కాలనీవాసులు కోరుతున్నారు.

మొదటి ప్రాధాన్యత డ్రయినేజీలకే ..



అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో డ్రయినేజీ సమస్యలు ఎక్కువగానే ఉన్నాయి. వర్షాకాలంలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణాలకి నిధులు కేటాయించి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తాం.

– శ్రీనివాసరావు, కార్యదర్శి, అమీన్‌పూర్

మురుగునీరు బయటకు వెళ్లడం లేదు



బీఎస్ఆర్ కాలనీలో మౌలికవసతులు సరిగా లేవు. కొత్తగా ఏర్పడిన కాలనీ ఇది. ముఖ్యంగా కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ సమగ్రంగా లేదు. మురుగునీరు కాలనీ బయటకు వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నాము.

– శ్రీనివాస్, బీఎస్ఆర్ కాలనీ, పటేల్‌గూడ

న్యూస్ బాక్స్

నాణ్యతతో రోడ్లు నిర్మించాలి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ

పటాన్‌చెరు: మండల పరిషత్ నిధులతో వేస్తున్న రోడ్లను నాణ్యతో నిర్మించాలని ఎంపీపీ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇస్నాపూర్‌లో కొత్తగా నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. రూ.35 లక్షలతో ఇస్నాపూర్‌లో కొనసాగుతున్న రోడ్డు పనులు నాణ్యతతో ఉండాలన్నారు. మండల పరిధిలో మండల పరిషత్ నిధులతో ఎంపీటీసీలు ప్రతిపాదించిన రోడ్లకు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆశీస్సులతో ప్రజలకు మరింత చేరువ కావాలన్నదే లక్ష్యంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ సర్పంచ్ బురిగారి విజయలక్ష్మీ వెంకట్‌రెడ్డి, చిట్కుల్ సర్పంచ్ సుంకరి రవిందర్, పీఆర్ఎఈ మల్లేషం, టీఆర్ఎస్ నాయకులు హన్మంత్, వెంకట్‌రెడ్డి, ఆదిమూలం తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలే ముఖ్యం

పటాన్‌చెరు క్రైం సీఐ రాజు



పటాన్‌చెరు టౌన్: శాంతి భద్రతలు కాపాడటంలో ముందుంటానని పటాన్‌చెరు సీఐ క్రైమ్ సీఐ రాజు అన్నారు. ప్రమోషన్ మీదుగా కొత్తగా సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం బాధ్యలు స్వీకరించారు. పటాన్‌చెరు పారిశ్రామికవాడలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి భద్రతలు కాపాడటంలో తనవంతు కృషి చేస్తానన్నారు. పారిశ్రామికవాడలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను నిర్మిస్తామన్నారు. ప్రజలు తమ దగ్గరలో దొంగతనాలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

క్రీడాకారులకు ప్రోత్సాహం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రపురం(పటాన్‌చెరువు): క్రీడాకారుల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యేగూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం బెల్‌టౌన్‌షిప్‌లో ఎమ్మెల్యే ఆర్థిక సహాయంతో గ్రీన్‌సిటి ఫుడ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తుందని వివరించారు. క్రీడలు ఆడడం వల్ల ఎన్నో ఉపయోగం ఉందని, ప్రధానంగా క్రీడల్లో రాణించే వారికి ఉపాధి, ఉద్యోగ, విద్యారంగంలో ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరియాదవ్, జెడ్పీటీసీ సభ్యులు రాములుగౌడ్, కార్పొరేటర్ తొంట అంజయ్యాదవ్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు: రైతులకు ఏలాంటి ఇబ్బంది కలగకూడదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధికారులను హెచ్చరించారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి తాను ముందుటానని స్పష్టం చేశారు. శనివారం ఎమ్మెల్యే మండల పరిధిలోని ఘనపూర్‌లో పర్యటించారు. గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దాంతో అప్పటికప్పుడు ఎమ్మెల్యే విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులతో మాట్లాడి పోలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ శ్రీశైలం యాదవ్, రైతు సంఘం కన్వీనర్ బాసిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ విఠల్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ దుర్గయ్య, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కుమార్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకుడు కాశీరెడ్డి పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

రామచంద్రపురం(పటాన్‌చెరువు): సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకొని పదితరాల వరకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ, వెన్నవరం భూపాల్‌రెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని తెల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరానగర్, తెల్లాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి యాదగిరియాదవ్, జడ్పీటిసి సభ్యులు రాములుగౌడ్, కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, అంజయ్యయాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పానగేష్‌యాదవ్, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్, మల్లెపల్లి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

'గ్రేటర్' నిర్లక్ష్యం



రామచంద్రాపురం (పటాన్‌చెరు): పటాన్‌చెరులోని జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు కొత్త పైపులు వేస్తామంటూ మంచి రోడ్లు తవ్వేస్తున్నారు. దాంతో ప్రజలు అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. అభివృద్ధి పనులు అడ్డుకోవాలనే ఉద్దేశ్యంమాకు లేదు. ఇండ్లలోకి దుమ్ము, ధూళీ చేరుతుంది. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి.

–నక్క సతీష్‌కుమార్‌గౌడ్

12



మన పటాన్‌చెరు

సాక్షి

సంగారెడ్డి

ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



ఒక్క క్షణం:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీఏ మిడిల్ క్లాస్అబ్బాయి:
ఎస్‌వీ సినీ స్క్వేర్
11.00,2.00,6.00,9.00

ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
సంగీత(రామచంద్రాపురం)

హలో:
జ్యోతి 70ఎం.ఎం.

ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి :
జ్యోతి(బొల్లారం)
11.00,2.00,6.00,9.00

న్యూస్ బాక్స్

దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయండి

టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ చారి

పటాన్‌చెరు టౌన్‌: నేడు హైదరాబాద్‌లోని తెలుగు లలిత కళాతోరణంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే టీపీయూఎస్ దశాబ్ది ఉత్సవాలకు ప్రయివేట్ రంగంలో పనిచేస్తున్న కార్మిక సోదరులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శనివారం టీపీయూఎస్ జిల్లా అధ్యక్షులు ఉపేందర్ చారి ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు మైత్రీ గ్రౌండ్ నుంచి లలిత కళాతోరణం వరకు ర్యాలీగావెళ్లనున్నట్టు తెలిపారు. వివరాల కోసం 9491769464,9652486561 సంప్రదించాలని కోరారు.

తవ్వకాలతో తంటాలు

పటాన్‌చెరు: మంచినీటి పైపులైన్ వ్యవస్థ ఏర్పాటు కోసం పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాల్లో నిర్వహిస్తున్న తవ్వకాలతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఇండ్ల ముందు నుంచి నడిచే పరిస్థితి లేకుండా పోయిందని ఆ పట్టణాల్లోని కాలనీవాసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాలు చేసిన తర్వాత సరైన విధంగా చదును చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆర్సీపురంలోని ఎస్ఎన్ కాలనీ, ముంబాయ్ కాలనీలో తవ్వకాలపై ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై స్థానిక వాటర్ వర్క్స్ డీజీఎం వినోద్‌కుమార్‌ను వివరణ కోరగా తవ్వకాలు నిర్వహించిన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయిస్తామన్నారని కాలనీ వాసులు తెలిపారు.

ఉపాధి కల్పించాలి

జిన్నారం(పటాన్‌చెరు):మండలంలోని మంగంపేటగ్రామంలో ఉపాధి పనులను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీడీపీ నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీఓ సుమతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఉపాధి పనులు లేకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ప్రమాదకరంగా కాలువ



పటాన్‌చెరు టౌన్‌: పట్టణంలో జాతీయ రహదారి పై శ్రీరాంనగర్ కాలనీ సమీపంలో వర్షపు నీళ్ళు పోవడానికి ఏర్పాటు చేసిన కాలువ ప్రమాదకరంగా మారింది. రాకపోకలు చాలా ఇబ్బందికరంగా మారింది. ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేసిన శ్రీనివాస్‌గౌడ్

పటాన్‌చెరు: సమాజంలోని ప్రతి ఒక్కరూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేసి ఆయన మాట్లాడారు. చిన్నప్పటి నుంచి పిల్లలకు ఆటలపై ఆసక్తి పెంచాలన్నారు. చదువు ఒక్కటే కాకుండా పిల్లల్లో క్రీడాసక్తిని పెంచాలన్నారు. ఇందుకు తల్లిదండ్రులు, పాఠశాలలు, ఇతర వర్గాల పెద్దలంతా దృష్టి పెట్టాలన్నారు. వివిధ టోర్నమెంట్‌ల నిర్వహణకు ముందుకు వచ్చే క్రీడా సంఘాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్టుతెలిపారు. బీరంగూడ కేఎస్‌జీ యువసేన సభ్యులకు క్రికెట్ కిట్, వాలీబాల్ కిట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగంగౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని టీఆర్ఎస్‌వీ జిల్లా నాయకులు విక్రంరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉపయోగపడే ఆటవస్తువులు, నీటి డబ్బాలు, స్టడీమెటీరియల్‌ను టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఉచితంగా అందిజేశారు. మండలంలోని బొల్లారం గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం హైదరాబాద్‌లోని ఎస్అండ్‌పీ గ్లోబల్ ఎంఐ సంస్థ ప్రతినిధులు క్రీడాసామాగ్రి అందజేశారు. పాఠశాల విద్యార్థులకు రూ.2.40లక్షలవిలువ మరుగుదొడ్ల సదుపాయం, తాగునీటి వసతి లాంటి కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే ఆట వస్తువులను అందించారు. స్థానిక ఉపసర్పంచ్ వేణుపాల్‌రెడ్డి, సంస్థ ప్రాజెక్ట్ లీడర్స్ శివ, హరి, అలాదీన్, నాగేశ్వర్‌రావు, మోహన్, శ్రీనివాస్‌రావులు అందజేశారు.

నూతన పద్ధతుల్లో పంటలు సాగు చేయాలి

ఆత్మకమిటీ ఛైర్మన్ కుమార్‌గౌడ్



పంటలను పరిశీలిస్తున్న కుమార్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): రైతులు కూరగాయ పంటల సాగుపై దృష్టి సారించి, నూతన పద్ధతుల ద్వారానే పంటలను సాగు చేయాలని ఆత్మకమిటీ ఛైర్మన్ కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం గుమ్మడిదల గ్రామంలో రైతులు సాగు చేస్తున్న కూరగాయ పంటలను కుమార్‌గౌడ్ ఉద్యానవనశాఖ అధికారి శైలజతో కలిసి పరిశీలించారు. రైతులు వినియోగిస్తున్న డ్రిప్ విధానం, సాగు చేస్తున్న టమాట, క్యాబేజీ పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు నూతన పద్ధతులతో పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. గుమ్మడిదలలో వినియోగంలోకి వచ్చిన కోల్డ్ స్టోరేజ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ మండల అధికారి ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

Zone Guide

గ్యాస్ సమాచారం

పటాన్‌చెరు టౌన్ : పట్టణంలోని హెచ్‌పీ వంట గ్యాస్‌ను బుక్ చేసుకున్న వారికి ఒక్క రోజులోనే సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు డీలర్ తెలిపారు. ట్రాన్స్‌పోర్టు ద్వారా 24 గంటల సమయం పడుతుందని తెలిపారు. గ్యాస్ బుకింగ్‌కు 9666023456 ను సంప్రదించాలని కోరారు. సమస్యలు ఉంటే 08455–242865 కు సంప్రదించాలని తెలిపారు.

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం డాక్టర్ కిరణ్ కుమార్ విధులు నిర్వర్తించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సోమవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు. రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

జిన్నారం(పటాన్‌చెరు):యువజన సంఘాలకు ఇవ్వాల్సిన అవార్డుల కోసం సంఘాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల యువజన సం ఘాల అధ్యక్షులు రామకృష్ణా శనివారం ఒక ప్రకటలో తెలిపారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టినపనులు, కార్యక్రమాలతో కూడా వివరాలను తమకు అందించాలని సూచించారు. వీటిని జిల్లా నాయకత్వానికి అందించి అవార్డుల కోసం సిఫారసు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఎలాంటి వివరాలు కావాలన్నా తమను సంప్రదించాలని సూచించారు.

ఇంటర్వ్యూ

అంశం: భూసార పరీక్షలు
మనోజ, ఏఈఓ జిన్నారం



జిన్నారం(పటాన్‌చెరు):

ప్రశ్న: మండల వ్యాప్తంగా భూసార పరీక్షల వివరాలు ఏంటి, సేకరణ ఎలా జరుగుతుంది?

జవాబు: జిన్నారం మండలంలోని అన్ని పంట పొలాల నుంచి రైతుల కోరిక మేరకు మట్టి నమూనాలను సేకరించాం. పంట పొలంలో మట్టి నాణ్యతను తెలుసుకునేందుకు పరీక్షలు జరుపుతున్నాం. మట్టి పరీక్షలు రాగానే రైతులకు తగిన సూచనలు సలహాలు అందిస్తాం.

ప్రశ్న: ప్రస్తుతం ఎలాంటి భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారు?

జవాబు: మండల వ్యాప్తంగా అన్ని కుంటలు, చెరువులు, చెక్ డ్యాంల నుంచి మట్టి నమూనాలను మిషన్‌కాకతీయలో భాగంగా సేకరిస్తున్నాం.

ప్రశ్న:ప్రస్తుతం ఎన్ని కుంటలు, చెరువుల నుంచి మట్టి నమూనాలను సేకరించారు?

జవాబు: మండల వ్యాప్తంగా ఉన్న 34 చెరువులు, 26 కుంటల నుంచి మట్టి నమూనాలు సేకరించాం. ఈ నమూనాలను సంగారెడ్డిలోని పరీక్షా కేంద్రాలకు పంపాం.

ప్రశ్న: సేకరణ లక్ష్యం ఎప్పుడు పూర్తవుతుంది?

జవాబు: మరో వారం రోజుల్లో మట్టి నమూనాల సేకరణ పూర్తి స్థాయిలో ముగుస్తుంది. అనంతరం ఇందుకు సంబంధించిన నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతాం.

ప్రశ్న: మట్టి నమూనాల పరీక్షలతో ఎలాంటి లాభాలు ఉన్నాయి?

జవాబు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్‌కాతీయ పనులు వేగంగా నిర్వహిస్తుంది. చెరువులోని మట్టి రైతుల పంట పొలాలకు తరలిస్తుండటంతో ,మట్టి నాణ్యతను తెలుసుకునేందుకు ఈ పరీక్షలను నిర్వహిస్తున్నాం. మట్టి నాణ్యతను బట్టి రైతులు మట్టిని పంట పొలాలకు వేసుకోవచ్చా లేదా అనే విషయాలు రైతులకు వివరిస్తాం.



సంగారెడ్డి టౌన్: 99854 89901, సంగారెడ్డి రూరల్: 77021 08156, సంగారెడ్డి అర్బన్: 95737 01997, సంగారెడ్డి జోన్: 85019 25249, సదాశివపేట:97053 47294 సదాశివపేట రూరల్: 93464 69540, కొండాపూర్: 99893 26068, హత్నూర: 99669 10336, సంగారెడ్డిక్రైం: 94935 37021

ఎన్‌సీఎల్ యూనియన్ అధ్యక్షుడిగా సత్యనారాయణగౌడ్



హత్నూర(సంగారెడ్డి): మండలంలోని తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులోని ఎన్‌సీఎల్ పరిశ్రమ కార్మిక సంఘం యూనియన్ నూతన అధ్యక్షులుగా సత్యనారాయణగౌడ్ ఎన్నికైనట్లు ఆ సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉపాధ్యక్షులుగా రాములు, ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి, సహాయ కార్యదర్శిగా మల్లేశం, కోశాధికారిగా భాస్కర్‌గౌడ్, శంకర్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు తెలిపారు.

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

బారులు తీరిన భక్తులు

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): భక్తుల గోవింద నామస్మరణ..అన్నమయ్య సంకీర్తనల నడుమ.. శనివారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గల వెంకటేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో పూజలను నిర్వహించేందుకు మండల, పట్టణ ప్రజలు బారులు తీరారు. ఆలయంలో సుప్రభాత సేవ, అభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించి, కలియుగ వెంకటేశ్వరున్ని భక్తులు కనివితీర దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బొకే.. ఓకే..

సంగారెడ్డి టౌన్: పూల బొకేలు కావాలంటే గతంలో హైదరాబాద్‌కు ప్రత్యేకంగా వెళ్లి తీసుకురావాల్సి వచ్చేది. దీంతో బొకే రేటు కంటే ప్రయాణ ఖర్చే ఎక్కువగా ఉండేది. దాన్ని కాపాడుకుంటూ ఇక్కడికి తిరిగి రావాలి మళ్లీ. ప్రముఖులకు ఇచ్చే ముందు తాజాగా ఉంటేనే బొకే ఆకర్షణగా నిలుస్తుంది. ఇప్పుడు సంగారెడ్డి పట్టణ వాసులు బొకే కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పనిలేదు. స్థానికంగా ఉన్న పూల షాపుల్లో సుమారు 20 షాపుల్లో రకరకాల బొకేలను విక్రయిస్తున్నారు. దీంతో బొకే, పుష్పగుచ్చాలు చౌకగా అందుబాటులోకి వచ్చాయి.వీటితో పాటు పెళ్లిళ్లు, తదితర శుభకార్యాలు , పండుగలు, దైవ కార్యాలకు అవసరమైన అన్ని రకాల పూలు వారికి అవసరమైన రీతిలో తయారు చేసి షాపుల్లో సిద్ధంగా ఉంచుతున్నారు. రూ. 50 నుంచి రూ.1500 వరకు పూల దండలు సైతం అందుబాటులో ఉంటాయి. ఆర్డర్‌పై అనేక రకాలు మాలలు, గజమాలలు ఇక్కడ తయారు చేస్తూ ఉంటారు. విడిగా గులాబీ, మల్లే, చామంతి, లిల్లీ , బంతి , తదితర పూలు 24 గంటలు అందుబాటులో ఉంచుతున్నారు. సంగారెడ్డి పట్టణంలో పూలకు మంచి గిరాకీ ఉంటుంది. ఈ వృత్తిపై ఆధారపడి సుమారు 100 కుటుంబాలు జీవిస్తున్నాయి. షాపుల్లో విక్రయిస్తున్న పూలు అల్లడానికి దుకాణాల్లో పని చేస్తున్న వారు ప్రత్యేకమైన సందర్భాల్లో దండలను కూడా అల్లుతుంటారు. ముఖ్యంగా రోజు కౌంటర్ సేల్ ఎక్కువగా అయ్యే మల్లే, చామంతి, కనకాంబరం దండలు పట్టణంలోని కొందరు మహిళలు అల్లి దుకాణ దారులకు ఇస్తుంటారు. కేవలం టైమ్‌పాస్‌ల భావించి అతి తక్కువ ధరకు ఈ పూలను స్థానిక మహిళలు అల్లీ షాపు యాజమానులకు ఇవ్వడంతో గిరాకీ సాఫీగా జరుగుతోంది. ఈ వృత్తితో రోజు వందల రూపాయాలు సంపాదించుకొని జీవనం కొనసాగిస్తున్నారు.





బొకేతో సిద్ధంగా ఉన్న నిర్వాహకుడు

ఆధ్యాత్మిక శోభ

- తెలంగాణ తిరుపతిగా వేంకటేశ్వర ఆలయం
- 16 అడుగుల ఏకశిలా విగ్రహం ప్రత్యేక ఆకర్షణ

మహాలక్ష్మీ గోదాసమేత విరాట్ వేంకటేశ్వర స్వామి ఆలయం



సంగారెడ్డిజోన్: సంగారెడ్డి రోజు రోజుకూ ఆధ్యాత్మికంగా శోభిల్లుతుంది. పెరిగిన సాంకేతిక విప్లవం, చిధ్రమైన ఉమ్మడి కుటుంబాలు, ఉరుకుల పరుగుల జీవితాలతో మనిషి నిత్యం సంఘర్షణనకు గురవుతున్న సందర్భంలో మనఃశాంతి కోసం ప్రజలు ఆధ్యాత్మికం వైపు మొగ్గుచూపుతున్నారు. పట్టణ శివారులోని శ్రీ మహాలక్ష్మీ గోదాసమేత విరాట్ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రజల నుంచి విశేష పూజలు అందకుంటుంది. 400 సంవత్సారాల చరిత్ర కలిగిన ఆలయంకు 2011లో శ్రీ చిన్నజీయర్ స్వామి ఆశీర్వచనంతో జీర్ణోధ్ధరణలో భాగంగా 16 ఆడుగుల ఏకశీల విగ్రహం మహాలక్ష్మీ, గోదాదేవి సమేతంగా ప్రతిష్టించారు. ప్రతి ఏటా ధనుర్మాస వేడుకల, ఆలయ వార్షికోత్సవం, ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి శనివారం దాసంజనేయ స్వామి ఆలయంలో హోమం నిర్వహించడం ఇక్కడి సాంప్రదాయం. ఆలయంలోకి ప్రవేశించగానే తిలకాధారణ, మహిళలు గాజులు వేసుకునేలా వాలంటీర్లు ప్రోత్సాహిస్తారు. ధనుర్మాసం ప్రత్యేక పూజల్లో భాగంగా ఈ నెల 5 నుంచి 9 వరకు ఆధ్యాయనోత్సవం ను , నమ్మాళ్‌వార్‌కి పరంపద ఉత్సవం , విశేష అర్చనలు జరుగుతున్నాయి.


దినదిన ప్రవర్ధమానమై తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందుతుంది ఈ దేవాలయం.ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉత్సవ విగ్రహాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులను భాగస్వామ్యం చేసి సనాతన సాంప్రదాయ పరిరక్షణ కోసం జై శ్రీమన్నానారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ వారు నిత్యం కృషి చేస్తున్నారు.

గాలిపటాల సందడి షురూ



సంగారెడ్డి టౌన్: సంక్రాంతి అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది గాలిపటాలు . గాలిపటం ఎగరవేస్తే వచ్చే ఆనందం సరదా మరొక ఆట తీర్చ లేదు. సెలవులు వచ్చాయంటే చిన్న, పెద్దా అని తేడా లేకుండా లేకుండా అందరూ పండగ వేళ పతంగులు ఏగుర వేస్తుంటారు. భవనాలపై నిలబడి కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలసి సంతోషాన్ని పంచుకుంటారు. ఊరు, వాడ, పట్టణం, గల్లీ అనే తేడా లేకుండా పిల్లల సందడి మొదలవుతుంది. ఈ ఏడాది కూడా పిల్లలు, పెద్దలు పతంగులు సరదగా ఎగరవేస్తున్నారు. రకరకాల గాలిపటాలను ఎగురవేస్తూ సెలవును ఎంజాయ్ చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటైన దుకాణాల్లో గాలిపటాలు కొనుగోలు చేయడంలో చిన్నారులు, పెద్దలు, యువకులు నిమగ్నమైపోయారు. విభిన్న రంగులు పలు రూపాల్లో పతంగులు సంగారెడ్డి మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. రూ. 5 నుంచి రూ.50 వరకు 70 ధరలలో పలు రకాల పతంగులతో పాటు చెరక, దారం, మాంజాలు అందుబాటులో ఉన్నాయి. గాలిపటాలు ఎగురవేసే సమయంలో పరిసరాలను సైతం మర్చిపోయి ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సందర్భంగా ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త వహించి వీలైనంతగా మైదాన ప్రాంతంలో ఎగురవేయాలని పలువురు సూచిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల సమయంలో గాలిపటాలు ఎగురవేయడం వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుంది.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



వెండితెర



ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
2 కంట్రీస్
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
హలో: సితార
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

'ప్రభుత్వానిది నిరంకుశ ధోరణి'

సంగారెడ్డి టౌన్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని సీఐటీయూ పట్టణ అధ్యక్షులు మెహబూబ్ ఖాన్ ఆరోపించారు . శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ద్వితీయ మహా సభలకు సంగారెడ్డి మున్సిపల్ కార్మికులు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు . ఈ సందర్భంగా మెహబూబ్ ఖాన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేస్తామన్న ముఖ్యమంత్రి మూడేండ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదన్నారు . వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు నర్సింహా , దశరథ్ , రాజు , మల్లికార్జున్ , యాదగిరి , మానయ్య , వెంకట్ , సువర్ణ , మంజుల , లక్ష్మి , రోజమ్మ , శాంతి , వీరమణి , మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు .

ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి

సంగారెడ్డిరూరల్: పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా కృషి చేయాలని ఎల్ఈపీ రాష్ట్ర మానిటరింగ్ అధికారులు గోవర్ధన్, కమాల్‌సింగ్ సూచించారు. మండల పరిదిలోని కాశీపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో సమగ్ర ముల్యాంకనం నిర్వహించే విధానాన్ని పరిశీలిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని సదాశివనగర్ ప్రాథమిక పాఠశాలతో పాటు సంగారెడ్డిలోని సంజీవనగర్ ప్రాథమిక పాఠశాలలోనూ రాష్ట్ర పరిశీలకులు వేణుమాధవ శర్మ పర్యటించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు అశోక్, దత్తు, కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత, ఉపాధ్యాయులు అలియాసుల్తానా , మంజులవాణి,యాస్మిన్‌ఫాతిమా, రఫియాసుల్తానా, జైబున్నిసాబేగం, మంజులసీత ,సపురఖానం, ఆఫ్రిన్ ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గ్రామ నమూనా

కొండాపూర్(సంగారెడ్డి): హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌కు చెందిన కొండా లక్ష్మన్ బాపూజీ విశ్వవిద్యాలయం విద్యార్థులు క్షేత్ర స్థాయిలో అవగాహన పెంచుకునేందుకు పొలం బాట పట్టారు. ఇందులో భాగంగా మల్కాపూర్ గ్రామంలో శనివారం గ్రామ నమూనాను రూపొందించారు. గ్రామ నమునాలో నీటి వనరుల కేంద్రాలు, పంట క్షేత్రాలు, నీటి కాలువల వివరాలు, ఇండ్ల సముదాయాన్ని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు.



ఎక్కడి సమస్యలు అక్కడే..

కొండాపూర్(సంగారెడ్డి): కొత్త రాష్ట్రం ఏర్పడి మూడున్నరేండ్లు దాటినా గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదగిరి అన్నారు. మండల పరిధిలోని మారెపల్లి గ్రామంలో శనివారం టీ మాస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... టీఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో మోసపూరితమైన వాగ్దానాలు చేసి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.డబుల్ బెడ్‌రూం ఇండ్లు , దళితులకు మూడెకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్య, రైతులకు రుణమాఫీ వంటి పథకాలు రాష్ట్రంలో ఎక్కడా అమలు కావడం లేదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ గ్రామాలలో పారిశుధ్యం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించని పక్షంలో ప్రజలతో మమేకమై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీ మాస్ మండల కన్వీనర్ రాంచందర్, నాయకులు రాజయ్య, బాబురావు, రాజు , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మారెపల్లిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న టీ మాస్ నాయకులు

ప్రభుత్వ బడులను సందర్శించిన రాష్ట్ర బృందం

సదాశివపేటరూరల్(సంగారెడ్డి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న కార్యక్రమాల తీరుతెన్నులను పరిశీలించడానికి శనివారం రాష్ట్ర విద్యా బృందం జిల్లాలో పర్యటించింది.అందులో భాగంగా మండల పరిధిలోని నందికంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, సిద్ధాపూర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి దండు అంజయ్య ఆధ్వర్యంలో 9 మంది సభ్యుల బృందం పరిశీలించింది. ఆగస్టు నుంచి 60రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన అభ్యసనాభివృద్ధి కార్యక్రమం తీరు తెన్నులు గురించి అడిగి తెలుసుకున్నారు. సిద్ధాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాయడం, చదవడం, గణితంలో చతుర్వేది ప్రక్రియలపై టెస్ట్ నిర్వహించి, వారి అభ్యసన సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో బాలికల అభ్యసన సామర్థ్యాన్ని మరింతగా మెరుగుపర్చాలన్నారు. అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్న ఎంఈఓ ను, తల్లులకు విద్యా బుద్దులు నేర్పిస్తున్న విద్యార్థులను అభినందించారు. కలెక్టర్ టెస్ట్ త్రిస్టార్స్ గురించి మండల విద్యాధికారి దండు అంజయ్యను అడిగి తెలుసుకున్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు దండు అంజయ్య తీసుకుంటున్న చర్యలో భాగంగా సదాశివపేట, పుల్కల్,ఝరాసంఘం,కోహిర్ మండలాల్లో 650మంది బాలకార్మికులను బడిలో చేర్పించడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు బసప్ప, సీఆర్పీలు నాగరత్నం, నగేష్ ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమాల గురించి ఎంఈఓ ను అడిగితెలుసుకుంటున్న రాష్ట్ర బృందం

ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ సేవాశిబిరం



పాఠశాల ఆవరణలో పరిసరాలు శుభ్రం చేస్తున్న దృశ్యం

హత్నూర(సంగారెడ్డి):

జాతీయసేవాపథకం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ప్రగతిజూనియర్, డిగ్రీ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు శనివారం నాగారం గ్రామంలో సేవాశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ గ్రామీణ వికాసం పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిత్వ వికాసం మొదలైన అంశాలపై దృష్టి సాధిస్తూ నాగారంతోపాటు, షేర్‌ఖాన్‌పల్లి, అక్వంచగూడ, రొయ్యపల్లి, కొడిపాక, ఎల్లాపూర్ గ్రామాల్లో ప్రజలను చైతన్యం వైపు అడుగులు వేయించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఎన్నో గ్రామాలు ఉండగా దూరంగా ఉన్న మా గ్రామానికే వరుసగా రెండోసారి ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని ఎంపీటీసీ ఆగమయ్య ముదిరాజ్ అన్నారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి వారికి పని కేటాయిస్తూ వారిలో అంకితభావం, శ్రమపట్ల విలువ, గ్రామాల పట్ల మమకారం కలిగేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ప్రోగ్రాం అధికారి డి.రత్నాజీ తెలిపారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు రావడం సంతోషకరమని పాఠశాల హెచ్ఎం రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన ప్రోగ్రాం అధికారులు వెంకటరామరెడ్డి, చెన్నయ్య, మూర్తి, శారద, పార్వతి, సర్పంచ్ యాదమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు 250మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: మిషన్ భగీరథ



రవికుమార్
ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్

సంగారెడ్డిరూరల్:

ప్రశ్న: మండలంలో మిషన్ భగీరథ పనులు ఎలా జరుగుతున్నాయి?

జవాబు: సంగారెడ్డి పూర్వ మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో మిషన్ భగీరథ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి

ప్రశ్న:ఎన్ని ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నారు?

జవాబు:50 ఓవర్‌హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేయాల్సి ఉండగా 36 ట్యాంకుల నిర్మాణం పూర్తయ్యింది.మిగతా ట్యాంకులు నిర్మాణ దశలో ఉన్నాయి

ప్రశ్న:పైపులైన్ పనులు ప్రారంభమయ్యాయా?

జవాబు:మండలంలోని ఫసల్‌వాది తాండాల్లో పైపులైన్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి.మిగతా చోట కూడా త్వరలో పనులు ప్రారంభమయ్యే అవకాశం వుంది.

ప్రశ్న:ట్యాంకుల నిర్మాణం పనులు ఎప్పటివరకు పూర్తి అవుతాయి?

జవాబు:ట్యాంకుల నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు మార్చి ఆఖరు వరకు సమయం ఉంది.త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న:మండలంలోని గ్రామాల్లో ఎక్కడైన నీటి సమస్య ఉందా?

జవాబు:దాదాపు అన్ని గ్రామాల్లో నీటి సరఫరా సజావుగా కొనసాగుతుంది.ఎక్కడైనా బోర్లు చెడిపోయి సమస్య ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తున్నాం.